ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 09, మార్చి 2025 16 పేజీలు




వివరాలు లోపలి పేజీల్లో...

# ఘనంగా మహిళా దినోత్సవం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు మహిళలకు సన్మానం

# ఇప్పటికైనా.. మోక్షం దక్కేనా?

- పాండురంగాపురం నుంచి సారపాకకు పొడిగించాలి
- కేంద్ర రాష్ట్ర మంత్రులకు తుమ్మల లేఖలు
- మల్కాన్‌గిరి ప్రాజెక్ట్ మంజూరైనట్లు ప్రకటన
- దీంతో తెరపైకి పాత డిమాండ్లు
- 14 కిలోమీటర్ల కోసం 35ఏళ్ళ పోరాటం

## రామయ్య చెంతకు రైల్వేలైన్ తెచ్చిపెట్టాలి

2వ పేజీలో...

ప్రభాతవార్త ప్రతినిధి-భద్రాద్రికొత్తగూడెం : భద్రాద్రి రామయ్య సన్నిధికి రైల్వే సదుపాయాన్ని సమకూర్చాలనే న్యాయమైన డిమాండ్ గత 35ఏళ్లుగా ఉన్నదే. దేశ వ్యాప్తంగా కోట్లాది భక్తుల ఆరాధ్యదైవాన్ని దర్శించడానికి కేవలం రోడ్డు మార్గంమాత్రమే శరణ్యమనే విషయం తెలిసిందే. చాలీచాలని రహదారులు..,అంతంత మాత్రమైన బస్ సర్వీసులతో అవస్థలు తప్పడంలేదు. ఈ నేపథ్యంలో మణుగూరు-కొత్తగూడెం సెక్షన్ లోని పాండురంగాపురం నుంచి సారపాకకు రైల్వేలైన్ లింకు కలిపితే దేశవ్యాప్త భక్తుల కోర్కెతీర్చినట్లవుతుందనే డిమాండ్లు ఉన్నాయి.



- బీఆర్ఎస్ స్థలం లేకుండానే పట్టాలు ఇచ్చింది
- నేటి కాంగ్రెస్ పట్టాలు ఇచ్చి హామి నిలబెట్టుకోవాలి
- ఇండ్లు లేని నిరుపేదల డిమాండ్

# కాంగ్రెస్ పట్టాలు ఇచ్చింది.. స్థలాలు ఇవ్వలేదు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి స్థలం లేని పేదవాళ్లు ఉండటానకి వీలు లేదు. అలాగే ప్రభుత్వమే స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుంది. పేదవాడి ఇంటి కలను నెరవేరస్తుంది. ఈ మాటలు అన్నది ఎవరో కాదు పదహారేళ్ల క్రితం సమైక్య రాష్ట్రంలో ఉన్న ఖమ్మం జిల్లా పేదవాళ్లకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇది. కాంగ్రెస్ అధికారం కోల్పోయి రాష్ట్రం రెండుగా విభజన జరిగి పదేళ్లు పూర్తయి నేటికి 12ఏళ్లు కావస్తున్నా ఉమ్మడి జిల్లాలోని ఖమ్మంతో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో వేలాది మందికి పట్టాలు ఇచ్చారే కాని స్థలాలు ఇవ్వలేదు. నేడు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆ పట్టాలు చిత్తుకాగితాలుగానే మిగిలిపోయాయి గాని పద హారు ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న పేదలకు ఇంటి స్థలాలు మాత్రం చూపలేకపోతున్నారు.

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో 2008లో పట్టణాన్ని మూడు యూనిట్లుగా విభజించి వార్డులు వారిగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలతో లబ్ధిదారులను ఎంపిక చేశారు. తొలి విడత ఖమ్మంలో 1500 మందికి పట్టణంలోని వెంకటగిరి సమీపంలో ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలిచ్చారు. రెండవ విడతలో 2009లో 3900 మందికి రఘునాధపాలెం రెవిన్యూ పరిధిలో 218 సర్వేనెంబర్‌లో ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తూ పేదలకు



16వ పేజీలో...




6వ పేజీలో...

# రాజీమార్గమే రాజమార్గం

- జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, మార్చి 8 - ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయంకు జాతీయ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరిగినది. తెలిపారు. ఇటువంటి రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులు అని అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీ య లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఇప్పటికైనా.. మోక్షం దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి..)

1984 సంవత్సరంలో నాటి భద్రాచలం పార్లమెంట్ సభ్యులు సోడె.రామయ్య, 1989 లో కేంద్ర క్యాబినేట్‌లో మంత్రిగా పనిచేసిన కె.కమలకుమారి, తర్వాతి కాలంలో ఎంపిలు బలరాంనాయక్, సీతారాంనాయక్ ఇలా అనేకమంది ప్రముఖులు ఈ సమస్యమీద పార్లమెంట్ లో మాట్లాడి, ఎలాగైనా ఈ కొత్తలైన్ మంజూరు ఇచ్చి దేశవ్యాప్త భక్తుల అవసరం తీర్చాలని సూచించడం జరిగింది. ఇది చరిత్ర చెరిపేస్తే చెరగదు. అయినా ఈరోజు దాకా భారతప్రభుత్వం కనికరించలేదు. కారణాలేంటో తెలియదు. ప్రతీ హిందువూ జీవితంలో ఒకసారైనా భద్రాచలం దర్శించుకోవాలని తపన పడుతుంటాడు. ఉత్తరాది రాష్ట్రాలు మొదలుకుని ఈశాన్య భారతమంతా ఇక్కడికి చేరుకుని రామయ్యని దర్శించి తరించడం మనం రోజూ చూస్తూనే ఉంటాం. దక్షిణాది గురించి మరి ప్రత్యేకంగా చెప్పేదేముంది. ఇంతటి ప్రాధాన్యతాంశాన్ని పక్కనపారేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చాకైనా పోనీ దారి దొరుకుతుందా అనుకుంటే 2014 నుంచి 2015 దాటిపోతున్నా, 11 ఏళ్ళ కాలం పరుగులు పెడుతున్నా ఈ సర్కార్ కూడా స్తబ్దంగా వ్యవహరిస్తున్నది. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన ప్రకటనతో "పాండురంగాపురం-సారపాక" లింక్ లైన్ డిమాండ్ బయటికొచ్చింది. ''వంలగొన్గిరి-పాండురంగాపురం'' రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపిందని, 186 కిలోమీటర్ల అటవీప్రాంతం గుండా నిర్మితంకానున్న ఈ ప్రతిష్టాత్మక బ్రాడ్‌గేజ్ డబ్లింగ్ కోసం ఏకంగా రూ.3593కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నట్లుగా కూడా ఆయన వెల్లడించారు. ఇది చాలా ముఖ్యమైన నిర్ణయం. ఈ ప్రాజెక్ట్‌కూడా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండి, ఇప్పుడు పట్టాలెక్కబోతున్నది. ఈ మార్గంలో చిన్నవి పెద్దవి కలిపి 45 బ్రిడ్జిల నిర్మాణం జరగాల్సి ఉంటుంది. కలిమెల మీదుగా వచ్చే ఈ మార్గం ఇదాకే చెప్పుకున్నట్లు కొత్తగూడెం-మణుగూరు సెక్షన్‌లో ( పాండురంగాపురం పాయింట్ దగ్గర) విలీనమవుతుంది. ఇది సాకారమైతే ఒడిస్సా, జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలనుంచి తెలంగాణా, ఆంధ్రా, ప్రాంతాలకు దగ్గరదారి దొరుకుతుంది. అంతే కాకుండా ఈశాన్య రాష్ట్రాలకు తెలంగాణా నుంచి బొగ్గుసరఫరా కూడా చౌకగా సాగుతుంది.


TUMMALA NAGESWARA RAO
Minister for Agriculture, Marketing, Co-operation and Handlooms & Textiles
Government of Telangana

D.O.Lr.No. 60 /M(AGR/M/H&T)/2025, Dt.08.03.2025

Dear Shri Ashwini Vaishnav Ji,

Sub: Completion of the Pandurangapuram-Malkangiri Railway Line up to Sarapaka – Req - Reg

Ref: 1. Lr. No. 22/M(AGRI/M/H&T)/2025, Dated: 30.01.2025
2. MR/A 1040/2025 from Minister for Railways, Govt.of India, New Delhi.

I sincerely appreciate your response to my earlier letter regarding the expedited completion of the sanctioned **Pandurangapuram-Malkangiri Railway Line** and the survey for a new railway lines.

The railway line **Pandurangapuram-Malkangiri**, which has already been sanctioned, is crucial for improving accessibility in backward regions. In this regard, I request your intervention to expedite completion of railway line up to **Sarapaka (Bhadrachalam)** at the earliest. Sarapaka serves as a key transit point for pilgrims traveling to Bhadrachalam, one of the most revered pilgrimage sites in the region. Completing the railway line up to this point will provide better access to devotees, ease congestion on road routes, and promote tourism and local economic activities.

The proposed railway bridge across the Godavari River near Bhadrachalam can be taken up at a later stage, as it may require additional time and resources.

With Regards,

Yours Sincerely

(TUMMALA NAGESWARA RAO)

To
SHRI ASHWINI VAISHNAW JI,
Hon'ble Minister for Railways,
Government of India,
New Delhi.

### సారపాక సంగతి చూడండి : మంత్రి తుమ్మల

వంలగొన్గిరి-పాండురంగాపురం రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి అన్ని ఆటంకాలూ తొలగిపోయిన క్రమంలో "సారపాక" ప్రతిపాదనని కూడా ఇప్పుడు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెరమీదకు తెచ్చారు. ఎలాగూ ఇన్నికోట్లు ఖర్చుచేసి పాండు రంగాపురం దాకా లైన్ తెస్తున్నందున, అక్కడి నుంచి కేవలం 14 కిలోమీటర్ల దూరంలో ఉండే సారపాకకి ఎక్స్‌టెన్షన్ ఇప్పించాలని ఆయన శనివారం నాడు కేంద్ర రైల్వేమంత్రి అశ్వనీవైష్ణవ్, అలానే తెలంగాణా ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు విడివిడిగా లేఖలు రాయడం గమనార్హం. ప్రఖ్యాత రామయ్య ఆలయానికి దేశవ్యాప్తంగా రైల్ కనెక్టివిటీ ఇచ్చి పుణ్యం కట్టుకోవాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**డాక్టర్ యస్మిత,, డాక్టర్ సుజనా**

**ఖమ్మం ప్రభాతవార్త మార్చి8**

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించితే. అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని.. రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను. ప్రతి ఒక్కరూ ఖండించి అలాంటి వాటి జరగకుండా చూడాలని.. ఖమ్మం స్తంభాద్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మహిళా వైద్యురాలు డాక్టర్ యస్మిత, సుజనా అన్నారు.. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో మహిళా వైద్యులు మహిళలు డ్యూటీ డాక్టర్లు మహిళా సిస్టర్లు లతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల.. కఠినంగా వ్యవహరించడంతోపాటు అలాంటి వాటి దోషులను వెంటనే శిక్ష పడేలా చేయాలని కోరారు.. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని లేకపోతే ఆ కుటుంబమే ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్లు.. రవి శ్రావ్య డి శిల్ప శ్రీ,, సిగ్గ, దీక్షిత.. తదితరులు పాల్గొన్నారు

# నేడు సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ చే ఎడ్యుకేషన్ సెమినార్

**ఖమ్మం విద్యా విభాగం మార్చి8, ప్రభాత వార్త:**

నేడు సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫీచరిస్టిక్ గ్లోబల్ ఎడ్యుకేషన్ బియాండ్ బౌండరీస్ అనే అంశంపై సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ ప్రధాన వక్తగా సెమినార్ నిర్వహించనున్నట్లు తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక పుట్టకోట శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా క్యాంపస్ లో నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు. నేడు ప్రపంచమే కుగ్రామంగా మారిన నేపథ్యంలో భవిష్యత్ తరాలను ప్రపంచ స్థాయి విజేతలుగా నిలవడంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఇట్టి కార్యక్రమాన్ని మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, వివిధ రంగాల ప్రముఖులు, పాల్గొనాలని కోరారు.

# మదన్ లాల్ సోదరుడు జవహర్ లాల్ మృతిపట్ల నామ సంతాపం

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సోదరుడు, మేడ్చెల్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్, డీఎస్పీ బాణోత్ జవహర్ లాల్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు . ఆయన మృతి వార్త విని మాజీ పార్లమెంటు సభ్యులు బి.ఆర్ .ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు నామా నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . మాజీ ఎంపీ జవహర్లాల్ మృతికి సంతాపం తెలిపారు. జవహర్ లాల్ కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. జవహర్ లాల్ పోలీస్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని, ఆయన సేవలు చిరస్మరణీయమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా

**టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం, మార్చి 8, ప్రభాత వార్త:**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావును అన్ని విధానంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, రజినీకాంత్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్ల ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు



పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ సార్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలోఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శకొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, చక్రవర్తి, శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీపా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, సంతోష్, ఇనపల్లి వెంకటేశ్వర్లు,పి. వెంకటేశ్వర్లు, నాగేష్, టిజె24 శ్రీధర్, నరేష్ పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

**చైర్ పర్సన్ నిష్టా శర్మ,,**

**క్రైమ్ ఖమ్మం మార్చి 8 ప్రభాతవార్త**

నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ నిష్టా శర్మ పిలుపునిచ్చారు, శనివారం జిల్లా పోలీస్ (డిపిఒ) ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు, పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశంలో కూడా నిర్వహించారు, జరగనున్న పరీక్ష వీడ్కోలు పలికి మహిళలను ఘనంగా సన్మానించారు, పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళ సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు, ముగి ంపు సందర్భంగా విద్యార్థులు వివిధ సంస్కృత కార్యక్రమాలు ఆటపాటలతో హోరెత్తించారు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

**చేనేత, జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి**

**ఖమ్మం, మార్చి 08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాదు లో నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 202526 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జూలై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యూల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు.కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చేయూతనిస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలి

**మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 500 కే వంట గ్యాస్, 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటు ఇచ్చి తోడ్పాటు అందిస్తున్న రేవంత్ రెడ్డి సర్కారుకు మహిళలంతా అండగా నిలవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచినారు. అనంతరం మహిళలందరకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు మందపల్లి నాగమణి, బలుసు లక్ష్మీ, రే సుగుణ, స్వరూప, నీలవేణి, మంగ, శ్రీకళా రెడ్డి, ఉరుకొండ చంద్రిక, సుగుణ, ప్రగతి, భవాని, గోవిందమ్మ, సమీరా, రమాదేవి, దివ్య, రమ, రాజ్యలక్ష్మి, సుకన్య, జ్యోతి, భద్రకాళీ, ఉమాదేవి, ఆదిలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితతోనే దేశాభివృద్ధి

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:



మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్రను పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్దానాలను అధిరోహిస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్దిక స్వావలంబన ముఖ్యమైనవి అని తెలిపారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలను శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఆర్దిక, రాజకీయ, సామాజిక రంగాలలో అద్బుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగ సమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్దత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారు అన్ని రంగాలలో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు బానోతు నర్సింహానాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, మేకల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సిని హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ముచ్చర్ల మాజీ సర్పంచ్ లూసీ

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సిని హీరో సుమన్ చేతుల మీదుగా శనివారం అవార్డు అందుకున్నారు. తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్, ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50వ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 3సార్లు సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించడమే కాక అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందించినందుకు గాను సిని హీరో డా॥ సుమన్ చేతుల మీదుగా మాజీ సర్పంచ్ జాటోతు జాయ్ లూసీకి అవార్డును అందజేశారు.

## డీఎస్పీ జవహర్‌లాల్ కు నివాళ్లు అర్పించిన వీరునాయక్

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:




వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సోదరుడు జవహర్‌లాల్ (డీఎస్పి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో అంతిమయాత్ర వారి స్వగ్రామం హిర్లపూడిలో శనివారం నిర్వహించారు. అంతిమయాత్రలో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యానాయక్, జూలూరుపాడు అధ్యక్షులు గుగులోత్ సీతారాములు, దారవాత్ హనుమా జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు



తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బాల భారతి



విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయురాళ్ళను కెఎస్ విద్యా సంస్థల డైరెక్టర్ కోటగిరి శ్రావణి సన్మానించి, మహిళల విశిష్ఠతను వివరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, యాచమనేని శశాంక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బిజేపి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌ను, మిర్చి తోటలలో కూలీలను సీనియర్ నాయకులు ఆపద వెంకట రామారావు ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మల్లారంలో పలురువు మహిళలను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి వెంకయ్య, గాదె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో నాలుగు వరిగడ్డి వాములు దగ్ధం

తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి కాలనీలో ఓ వ్యక్తి చెత్తకు నిప్పంటించి వెళ్ళిపోగా ఆ మంటలు వరిగడ్డి వాముకు తాకడంతో ఎక్కిరాల శ్రీనివాసరావు, ఎక్కిరాల చెన్నయ్య, ఎక్కిరాల వెంకటి, ఎక్కిరాల వీరాస్వామిలకు చెందిన గడ్డివాములు దగ్ధమయ్యాయి. గడ్డివాములన్నీ సమీపంలోనే ఉండటంతో ప్రమాదంలో గడ్డివాములు దగ్ధమై నష్టం జరిగింది.

## మహిళా దినోత్సవ వేడుకలు

వైరా, ఫిబ్రవరి08, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆర్యవైశ్య మండల, పట్టణ మహిళా సంఘం వైరా వారి ఆధ్వర్యంలో శనివారం ఆర్యవైశ్య సత్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఆటపాటలతో డ్యాన్సులతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, మండల కార్యదర్శి రాయల రోజా, కోశాధికారి మిట్టపల్లి పద్మ, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షురాలు అనుమోలు కుమారి, సెక్రటరీ మిట్టపల్లి మంజుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, కొప్పురావూరి ఝాన్సి, రంగా వాసవి, మిట్టపల్లి మహాలక్ష్మి, రాయపూడి రజిని, రాయల అన్నపూర్ణ, వజినేపల్లి సునీత, శేషకుమారి, పైడిపల్లి శ్రావణి, కేతినేని సరిత, చెరుకూరి అరుణ, చెరుకూరి రాజ్యలక్ష్మి, నల్లమోతు లక్ష్మీ, చెరుకూరి నిర్మల, వేమూరి భారతి, మాదినేని నాగరాణి, నందిగామ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి ఆర్థిక సాయం



కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:

యస్అండ్‌పిసి విభాగము, కార్పొరేట్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన పి.వెంకటేశ్వర్లు (వెంకటి) తలకు దెబ్బ తగిలి ఆరోగ్య పరిస్తితి విషమంగా ఉన్నందున అతనికి ట్రీట్మెంట్ సహాయార్ధం కార్పొరేట్ సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది, యస్అండ్‌పిసి వాహనాల డ్రైవర్లు విరాళాలుగా సేకరించిన రూ. 75,800 నగదును జీఎం సెక్యూరిటీ చందా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పి. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగిస్తూ వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.వేణుమాధవ్, ఎస్వో టూ జి.యం.(సెక్యూరిటీ), యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి, డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్ స్పెక్టర్, జి. భాస్కర్ రెడ్డి, జమేదార్, యాక్టింగ్ జమేదార్లు, ఆఫీసు సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్సైకి సన్మానం



కొత్తగూడెం/సుజాతనగర్, మార్చి 8 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుజాతనగర్ ఎస్సై రమాదేవిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ సెల్ జిల్లా సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పైడా రాజేంద్రప్రసాద్, కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య రాంబాబు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ నాయకులు చిమట నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు హతిరం తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:

తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో అసోసియేషన్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యానగర్ కాలనీలో ఉన్న సీనియర్ మహిళలు వెలగా చిట్టెమ్మ, యాతం జయప్రద, పందిళ్ళపల్లి పద్మావతి, విత్తనాల జానకీదేవిలను సభ్యులందరి సమక్షంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత పదేళ్లుగా మహిళా దినోత్సవం సందర్భంగా విద్యానగర్ కాలనీలో ఉన్న సీనియర్ మహిళలను గౌరవంగా సన్మానం చేయటం జరుగుతుంది అని, రాబోయే సంవత్సరాలలో కూడా ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల సూర్యనారాయణ, విజయమోహన్, జియంవి ప్రసాదరావు, కేశవరావు, గురుమూర్తి, శివరామకృష్ణ తదితరులు సమాజంలో స్త్రీలు యొక్క గొప్పతనము గురించి మాట్లాడారు.

# కుటుంబాలని క్రమశిక్షణతో అభివృద్ధి వైపు నడిపేది ఒకే ఒక వ్యక్తి మహిళ

**-భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివాసి మహిళ చైతన్య శక్తి(ఏఎంసీఎస్)ఆధ్వర్యంలో స్థానిక గిరిజన అభ్యుదయ భవనంలో సంఘం అధ్యక్షురాలు ఇరపా అనసూయ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ఆంక్షలు, హద్దులు లేని అవమానాలు, వివక్షలు, అతి కఠినమైన పరీక్షలు మరియు అనేక రకములైన భాద్యతలను మాత్రమే ప్రేమాభిమనాలతో ప్రతిఫలంగా తీసుకుని ప్రపంచంలోని, మానవసమాజంలోని కుటుంబాలాన్నీ , క్రమశిక్షణతో ఆనందంతో అభివృద్ధి వైపు నడిపించే విధంగా వెలుగు చూపిస్తూ మన చుట్టూ వున్న చీకటిని పార ద్రోలే ఒకే ఒక వ్యక్తి మహిళ అని కొనియాడుతూ,



మనకు, మన సమాజానికి మేలు చేయడానికి భగవంతుడు పంపిన ఒక తత్వవేత్త మరియు మార్గదర్శిని. అందుకే మహిళలతో సున్నితగాను, గౌరవం గాను మర్యాదగాను ఉందామని అన్నారు. అదేవిధంగా సంఘ సభ్యులు మరియు వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సపక అరుణ కుమారి, గుండి ఆశాలత, పూనెం భారతి, సోడే నరసమ్మ,తిరుమల,శ్రావణి పూనెం అనంతమ్మ, ఇరపా నాగరత్నం,ఇరపా కృష్ణకుమారి,భద్రాచలం ఆదివాసి సమితి(బీఏఎస్) నాయకులు పూనెం కృష్ణ దొర, పాయం రవివర్మ, పూనెం వీరభద్రం, పూనెం నాగేశ్వరరావు, చిచ్చడి సత్యనారాయణమూర్తి, ఇర్ప శ్రీను మరియు మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మహిళా కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పట్టణ ఎస్సై విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు. భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## పర్ణశాల రామయ్య ఆలయ ముఖ మండపం ద్వారంకు ఇత్తడి కవచం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

హైద్రాబాద్ వాస్తవ్యులు మహాలక్ష్మి అనే భక్తురాలు రాములవారి పై ఉన్న అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ అధికారులు కోరిక మేరకు పర్ణశాల రామయ్య ముఖ మండపం ద్వారము మొత్తమును తలుపులతో సహా ఇత్తడి తొడుగు చేయించారు. ఈపనికి గాను సుమారు రూ.3 లక్షల వ్యయం అయినట్లుగా తెలిపారు. సదరు పనిని దార్ల టెంపుల్ వర్క్స్ యజమాని రాఘవ, హైద్రాబాద్ వారిచే చేయించుట జరిగిందని, శనివారం దేవస్థానంలోని ముఖ మండపం ద్వారంకు అమర్చారు. అదేవిధంగా సదరు దాత నవమి నాటికీ ఆలయ ధ్వజస్తంభం బలిపీఠమును కూడా ఇత్తడి తొడుగు చేయించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా దాత మహాలక్ష్మికు వారికి ఆలయ ఇఓ రమాదేవి, పర్ణశాల ఆలయ ఇంఛార్జి, అర్చక సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతుల కల త్వరలోనే సాకారం

**-సీతారామ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదలకు సన్నాహకాలు**

**-500 ఎకరాలకు పైగా పొలాలకు సాగునీరు**

బూర్గంపహాడ్, మార్చి 9, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో ఇటీవల ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని దోమల వాగు ప్రాంతం పరిధిలోని రైతుల వినతి మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం మణుగూరు ప్రజాభవన్లో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించి ఇరిగేషన్ శాఖ ఈ ఈ తో చర వాణి ద్వారా మాట్లాడి ఈ ప్రాంత రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలని ఆదేశించారు . సోమవారం లేదా మంగళవారం తానే స్వయంగా వచ్చి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి నీరు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీరు విడుదల అయితే ఈ ప్రాంతం లోని రైతులందరూ కు నీటి సమస్య తీరుతుంది. గ్రౌండ్ లెవెల్ లో వాటర్ నిలువ ఉండటం వల్ల పంట పొలాలు అధిక దిగుబడులు వచ్చేందుకు అవకాశం ఉంటుందని పలువు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బాదం రమేష్ రెడ్డి , బిజ్జం వెంకటేశ్వర రెడ్డి ,ఇంగువ రమేష్ ,రహీంఖాన్, పలువు రైతులు పాల్గొన్నారు.

## మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం చిన్న నల్లబల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అఖిల భారత మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఐద్వా మండల కార్యదర్శి మిడియం జయ మాట్లాడుతూ మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు అరికట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో మహిళా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధంగా కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూసం రత్నవల్లి,మిడియం సమ్మక్క, కణితి రాధ, తెల్లం చెల్లమ్మ, అన్నపూర్ణ ఇంకా అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా.గీత పావనిని కలిసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య రంగం లో విశేష సేవలు అందిస్తున్న పావనిని అభినందిస్తూ, ఈ కార్యక్రమం నిర్వహించిన కనగాల చైతన్యని భవిష్యత్ లో ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధరణి ఫౌండేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**-న్యాయమూర్తి శివనాయక్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు నందు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కక్షిదారులకు నూకదాలతో ఆవశ్యకత గురించి జడ్జి వి శివ నాయక్ న్యాయ అవగాహన కల్పించారు. రాజీ మార్గమే రాజమార్గం అని నినదించారు. దీనివలన మీకు సమయం డబ్బు ఆదావుతుందని సూచించారు. జాతీయ లోకదాలకు వచ్చినటువంటి కక్ష దారులకు పులిహోర,మంచినీళ్ల వసతిని కల్పించారు. వీటికి లైన్స్ క్లబ్,వాటర్ కూలర్లు ఐటిసి సారపాక ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ న్యాయవాదులకు మరియు మహిళా కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ ఎం. వి. రమ, సీనియర్ న్యాయవాదులు ఎం. వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పామరాజు తిరుమలరావు, పేరాల వెంకటేశ్వర్లు, నవీన్, బండారు రమేష్, సతీష్, సంతోష్, ఇసంపల్లి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు అరుణ శ్రీ, లలిత, విద్యాదరి, నర్మద, తరుణి, మాదవి, కవిత,సౌజన్య, రమాదేవి , సంధ్య, కోర్ట్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ ,మార్చి 9,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బూర్గంపాడు మండల ఐకెపి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు ఏపిఎం నాగర్జున అధ్యక్షతన శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ గా వ్యవహరించిన పలువురు అతిథులు పాల్గొన్నారు. వై ఎఫ్ సిహెచ్ఎస్ ప్రతినిధి సేవాలాల్ మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో రాణించాలని తమ సంస్థ నుండి ముందు ముందు మహిళా సాధికారత కొరకు పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ముందుగా మహిళలకు మ్యూజికల్ చైర్స్ ,స్కిప్పింగ్ ,లెమన్ అండ్ స్పూన్ ఆడించారు .ఈ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు స్పాన్సర్లు అందించిన బహుమతులు మెమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ లు విజయ్ రాజ్, కాకర్ల ప్రద్యుమ్న, ఫీల్డ్ ఆఫీసర్లు తంబి కుమార్, మురలీధర్ రావు, టీజీపి మేనేజర్ రాచకొండ నరేష్ నడికోట రాజు జాటోత్ శివకుమార్ బానోత్ ప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ పోజిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ ప్రముఖ కాంట్రాక్టర్ బొల్లు రవి, సీసీలు తులసి ,నిర్మల ,అరుణ, లీలావతి, మహిళలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

బూర్గంపహాడ్ ,మార్చి 9 ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా రాయికల్ దళిత ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో దళిత ఆశ వర్కర్ పై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న చట్టాలు మహిళలకుమహిళలకు రక్షణగా ఉన్న చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి అన్నారు మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ పై అత్యాచారం వేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అత్యాచారానికి గురైన ఆశ వర్కర్ కుటుంబానికి అట్రాసిటీ అత్యాచారం చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని మహిళలే ఈ సృష్టికి ప్రధానమని మహిళలకు అన్నిటిలోనూ సమానమైన హక్కు కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు తిరీస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి ఆశ మిడ్ మీల్స్ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృధి

**- జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, మార్చి 8 - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్‌శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని




ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# రైతుల కోసం ప్రత్యేక కార్యాచణ

**- ఇప్పటి వరకు 55,767 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు**

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 55,767 వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను ఉన్నాయని, కొత్తగా 2024 సంవత్సరానికి, 2025 ఫిబ్రవరి వరకు 5389 మంజూరు చేశామని వివరించారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 52 శాతం పెరిగిందని అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సరిపడా మెటీరియల్ (పోల్‌లు, కండక్టర్లు, ట్రాన్స్ఫార్మర్లు) అంతా సిద్ధం చేసుకున్నామని, పంట కోతలు కాగానే ఏప్రిల్, మే, జూన్ నెలలో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామని తెలిపారు. రైతుల పట్ల నిబ్బద్ధత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్ద పీట వేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్ ద్వారా చేపట్టడం జరిగిందని, డిపార్ట్మెంట్ పరంగా ధరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది తెలుసుకునే వెసులుబాటు ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను అధికారులు సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ (ఆన్‌లైన్)లో చూసుకునే వెసులు బాటు కల్పించామన్నారు. తద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా పారదర్శకంగా మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ పద్ధతి వలన క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులకు ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# కొల్లు పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు ఎంపీటీసీల సంఘం శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అలాగే మా మనవరాలు మా ఇంటి మహాలక్ష్మీ కొల్లు యషిక పుట్టినరోజు సందర్భంగా శ్రీనగర్ పంచాయతీలో ఉన్న నాలుగు అంగన్వాడీ సెంటర్లకు సంబంధించిన టీచర్లకు అశోక్ నగర్ లో ఉన్న రెండు సెంటర్లకు సంబంధించిన టీచర్లకు ఆయమ్మలకు పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఆటల పోటీలు పెట్టి అందరికీ గిఫ్ట్ లిచ్చి ఘనంగా శాలువాలతో సన్మానించారు. చిన్నారులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ... మమ్మల్ని గుర్తించి ప్రతి సంవత్సరం మాకు ఘనంగా సన్మానం చేయడం అలాగే వారింట్లో ఎవరి పుట్టినరోజులు అయినా అంగన్వాడీ సెంటర్ లోనే చిన్నారుల నడుమ ప్రతి సంవత్సరం జరిపిస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో టీచర్లు పుష్ప, అంజలి, చిన్నా దేవి, విజయలక్ష్మి, పద్మ, ఆయమ్మ లు, మణి, మల్లమ్మ,రాంబాయి, సతీష్ రాంబాబు,రాధిక, ఆదిలక్ష్మి, పూర్ణ, జయ, పిల్లలు పిల్లల తల్లులు పాల్గొని ఎంపీటీసీ గారి మనవరాలు యషిక కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

జూలూరుపాడు, మార్చి 8 - ప్రభాతవార్త:



మండలంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జూలూరుపాడుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఈజీఎస్ పనులు నిర్వహిస్తున్న మహిళ కార్మికుల దగ్గరకు వెళ్లి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు నర్వనేని పుల్లారావు మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని అర్థం చేసుకునే ఓర్పు అంతులేని సహనం సాధించగలిగే మనో బలం, ఏ విషయాన్ని అయినా గుండెల్లో దాచుకునే ఔదార్యం మహిళామతల్లులకే ఉంటుందని వారు పేర్కొన్నారు మహిళల గొప్పతనాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో ఆనుగంటి లక్ష్మి, కడియాల ఉమాదేవి, లక్ష్మి, మంజుల భవాని సునీత ఝాన్సీ సావిత్రి వరలక్ష్మి, మిర్యాల కిరణ్ కుమార్ మంద దేవేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే బిజెపి లక్ష్యం: మాలోత్ గాంధీ నాయక్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - ప్రభాతవార్త:

మహిళ సాధికారతే బిజెపి లక్ష్యం అని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ స్పష్టం చేశారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లాలు తండా గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ మాలోత్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... శక్తి స్వరూపునులకు శుభాకాంక్షలు తెలిపారు. పురాతన కాలం నుండి నేటి వరకు వివిధ రంగాల్లో మహిళలు పోషించిన కీలక పాత్రలను నొక్కి చెప్పారు. నేడు అని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు ముఖ్యంగా కార్పొరేట్ రంగంలో రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ట్రిపుల్ తలా బారిన పడిన 12 కోట్ల మంది ముస్లిం మహిళల హక్కులను గత ప్రభుత్వాలు విస్మరించాయని ఆయన విమర్శించారు. అనంతరం మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. ఏఎన్ఎం బట్టు మంజుల. ఆశా వర్కర్లు పద్మ. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం

జూలూరుపాడు, మార్చి 8 - ప్రభాతవార్త:



స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా కానిస్టేబుల్ లను శనివారం ఎస్సై రవి శాలువాలతో ఘనంగా సత్కరించారు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతా సౌజన్య నాయుడు శైలజ లను పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు ప్రపంచంలో మహిళలకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్ అజ్మీర బుచ్చయ్య సిబ్బంది సూర్యం ప్రసాద్ వెంకటేశ్వర్లు నందా తదితరులు పాల్గొన్నారు.

# చేతక్ 3501 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఆవిష్కరించిన షీటీం ఎస్సై రమాదేవి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - ప్రభాతవార్త:



చేతక్ 3501 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా ఆవిష్కరించిన షీ టీమ్ యస్ఐ రమాదేవి స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని చేతక్ షోరూంలో శనివారం సరికొత్త మోడల్స్ 3501, 3502లను కొత్తగూడెం షీ టీం యస్ఐ రమాదేవి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు. కాలుష్య నివారణ లో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు చేపడుతున్న సాయి అంజన బజాజ్ యాజమాన్యాన్ని అభినందించారు. అంతే కాక కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని ఉపయోగించుకుని వాహన ప్రియులు ఈ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ద్వారా కాలుష్య నివారణ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయి అంజన మోటార్స్ అధినేత ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నో విశిష్టతలు కలిగిన 2 మోడల్స్ ఒకేసారి అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయంగా అభివర్ణించారు. అంతే కాక ఈ బైక్స్ ఒకసారి ఛార్జ్ చేస్తే 153 కి మీ మైలేజ్ ఇస్తాయన్నారు. లగ్జరీ కార్లలో ఉండే అత్యాధునిక ఫీచర్లు ఈ బైక్స్ సొంతమని ఆయన ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం బైక్ షో రూంలలోని మహిళా ఉద్యోగులంతా పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో షోరూం మేనేజర్లు,కస్టమర్లకు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ లోక్అదాలత్‌లో 4997 కేసులు పరిష్కారం

కొత్తగూడెం లీగల్, మార్చి 8 - ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 4997 కేసులు పరిష్కారం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసు వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం కోర్టులో సివిల్ కేసులు 11, మోటార్ వాహన ప్రమాద కేసులు, క్రిమినల్ అప్పీల్స్‌కు రూ.3,27,90,000 పరిష్కారం అయింది. క్రిమినల్ కేసులు 3174, పీఎల్‌సీ కేసులు 310 కేసులు కలిపి మొత్తం 3495 కేసులు పరిష్కారమయ్యాయని అన్నారు. ఇల్లెందు కోర్టులో సివిల్ కేసులు 6, క్రిమినల్ కేసులు 278, పీఎల్‌సీ కేసులు 138 కలిపి మొత్తం 422 కేసులు పరిష్కారమయ్యాయి. భద్రాచలం కోర్టులో క్రిమినల్ కేసులు 653, పీఎల్‌సీ కేసులు 104, మొత్తం పరిష్కారమైన కేసులు 757 కేసులు, మణుగూరు కోర్టులో క్రిమినల్ కేసులు 279, పీఎల్‌సీ కేసులు 44 కలిపి మొత్తం 232 పరిష్కారమయ్యాయని చెప్పారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మహిళా దినోత్సవం

రుద్రంపూర్, మార్చి 8 - ప్రభాతవార్త:



మండలంలోని ధన్నాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించబడింది. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి కలిసి వద్దాం. ఇది మహిళల విజయాలను గౌరవించటానికి అంకితం చేయబడిన రోజు అని, సైన్స్, రాజకీయాలు, వ్యాపారం, విద్య లేదా కళలు ఏదైనా, సమాజాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి మహిళలు చాలా కృషి ఉందని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జార్జి రెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్గదర్శకులుగా నిలిచిన మహిళ

రుద్రంపూర్, మార్చి 8 - ప్రభాతవార్త:



ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో మార్పునకు మార్గదర్శకులుగా నిలిచిన మహిళలను స్మరించుకుందాం. వారి అంకితభావం, ధైర్యం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తినిస్తున్నాయి. వివిధ రంగాల్లో మహిళల విజయాలు... విద్య, ఆరోగ్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలు విశేషమైన విజయాలు సాధించారు. రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలు నాయకత్వ పాత్రలను పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపార, పారిశ్రామిక రంగాలలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనదైన శైలిలో ప్రజల పట్ల ,వృత్తిపట్ల, అంకితభావం సేవ చేస్తున్న మహిళ బి. శంకరమ్మ ఫ్యాన్ ఇండియా సోకియో కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ప్లానిటోరియంలో సైన్స్ సెంటర్ నందు భాస్కర్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఇన్స్పైర్ వుమెన్ పురస్కారం 2025 దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన మహిళలకు 23 మంది మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నర్సింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న బి.శంకరమ్మ కు సినీ హీరో సుమన్ తల్వార్ ప్రముఖ సినీనటి దివ్యవాణి చేతులు మీదుగా ఇన్స్పైరింగ్ ఉమెన్ జాతీయ పురస్కారాన్ని అందజేశారు.

## కామ్రేడ్ రాయల రవన్న వర్ధంతి సభ పోస్టర్‌ల ఆవిష్కరణ

ములకలపల్లి, మార్చి 08 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రభోస్(రవన్న) 9వ వర్ధంతి సభ పోస్టర్‌లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారని పార్టీలో 1980 నుండి డీఎస్‌ఓ నాయకత్వంలో అతివాద మితవాద పంథాలకు వ్యతిరేకంగా జరిగిన అంతర్గత పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో రాయల రవన్న దృఢంగా నిలబడ్డారని, నిత్యం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలపై జరుగుతున్న దౌర్జన్యం, దోపిడీలకు వ్యతిరేకంగా ఆదివాసీలకు అండగా నిలబడి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. కావున నేడు ఖమ్మంలో జరిగే రవన్న 9వ వర్ధంతి సభకు మేధావులు, రైతు కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళలకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలి

ములకలపల్లి, మార్చి 08 ప్రభాతవార్త:




మహిళలకు అన్ని రంగాలలో సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని ఐద్వా మండల అధ్యక్షురాలు మేకల అనసూర్య డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మహిళ హక్కులపై వివక్ష, దాడులు విపరీతంగా పెరిగాయని దేశంలో ఎక్కడో అక్కడ మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యమే అని అన్నారు. శ్రామిక మహిళలకు కనీస వేతనాలు అమలు చేయట్లేదని, గౌరవ వేతనం పారితోషకం పేరుతో శ్రమ దోపిడి చేస్తున్నారని అన్నారు. నిత్యావసర ధరల పెరుగుదలను అరికట్టాలని, వంటగ్యాస్‌ను సబ్సిడీపై అందించాలని, జస్టిస్ వర్మ కమిటీ సిఫార్సు అమలు చేయాలని, గృహహింస బాధితులకు ఆశ్రమం కల్పించి ఆర్థిక సాయంతో పాటు పరువు హత్యలకు వ్యతిరేకంగా చట్టాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ దుబ్బ ధనలక్ష్మి, మధ్యాహ్నభోజన కార్మిక సంఘ మండల కార్యదర్శి బుగ్గ వెంకట నర్సమ్మ, ముదిగొండ రమాదేవి, తేజావత్ క్రాంతి, అంజమ్మ, సీత, నాగలక్ష్మి, మీనా, వాసం కృష్ణవేణి, మేరీ, మాణిక్యమ్మ, పుల్లమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు టౌన్, మార్చి 8, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మార్సీ నారాయణ హై స్కూల్ లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలలో తమ పాఠశాలలో నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఇది ఒక పండుగ కార్యక్రమంలాగా తమ పాఠశాలలో జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:



పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వెంకన్న 2005-2012 సంవత్సరం వరకు పాల్వంచ సొసైటీ డైరెక్టర్‌గా వున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామంలోని ఆయన మృతదేహానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్యయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ రౌతు రామారావు, ప్రముఖ న్యాయవాది అంబేద్కర్, ప్రభాకర్, సూరయ్య, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు....

పాల్వంచ టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్వంచ శ్రీనివాస్ కాలనీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్వేత, యోగ గురువు చైతన్యలను ఒలింపిక్ అసోసియేషన్, ఏటీపీ సంయుక్తంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అధ్యక్షుడు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో ఎదుగుదల చాలా మంచి శుభసూచకం అన్నారు. స్త్రీ శక్తి ఉన్నతమైన స్థానాల్లో ఉండడం వలన మంచి ప్రగతి లభిస్తుందని ముఖ్యంగా పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత బాధ్యతలు చేపట్టిన తర్వాత చక్కటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అవిశ్రాంతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఫిజికల్ డైరెక్టర్ శ్వేత ఆధ్వర్యంలో 10 మంది పిల్లలు నేషనల్ గేమ్స్‌లో పాల్గొనడం గర్వకారణం అని తెలిపారు. యోగ గురువు చైతన్య ఎంతో మంది మహిళలకు యోగ శిక్షణ ఇస్తూ వారి చక్కటి ఆరోగ్యా అలవాట్లను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,వాసు,రాజకుమార్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్,ఏటీపీ సెక్రటరీ భాస్కర్,చీఫ్ కోచ్ అన్నం వెంకటేశ్వర్లు,ఆర్ ఐ కృష్ణారావు, శ్రీనివాస్ ,వంశీ, రాంసింగ్, సరిత సుమ, రమ్య, స్వాతి, యోగ సభ్యులు,కంచన్,సింధు,రాధి కనాగేంద్ర,పిల్లలు,తల్లిదండ్రులు,వాకర్స్ క్లబ్ మహిళలు,ఆర్చరీ క్లబ్ కోచ్ కళ్యాణ్,టిటి ప్లేయర్స్,బాస్కెట్‌బాల్ క్రీడాకారులు,ట్రెక్కింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా..

**- ఐదుగురికి తీవ్ర గాయాలు...**

**- జగన్నాధపురం చింతకాని మధ్యలో ఘటన**

**- క్షతగాత్రులను 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**



**చింతకాని ప్రభాతవార్త:**



కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఐదుగురికి కి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలో జగన్నాధపురం చింతకాని మధ్యలో చోటుచేసుకుంది. చింతకాని ఎస్సై షేక్ నాగులు మీరా, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాధపురం గ్రామానికి చెందిన కూలీలు అయినటువంటి కంద రమేష్, కాశీ మాల. తిరపమ్మ, కొత్తపల్లి. నరసమ్మ, యార మాల సత్యవతి, మరికొందరు ప్రతిరోజు కూలి చేసుకొని జీవనం కొనసాగించేవారు. ప్రతిరోజు రాగానే ఈరోజు కూడా మిర్చి తోట కోసేందుకు కూలికి వెళ్లి రోడ్డున నడుచుకుంటూ వెళుతుండగా జగన్నాధపురం గ్రామానికి చెందిన అలవాల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి చింతకాని నుండి జగన్నాధపురం వైపు ట్రాక్టర్ తోలుకుంటూ వస్తుండగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న కూలీలు ట్రాక్టర్ ఆపి ఎక్కినారు అన్నారు. సుమారు 100 మీటర్ల దూరం ముందుకు సాగగానే ట్రాక్టర్ చింతకాయ ఊడి ట్రక్కు బోల్తా పడిందని దీంతో ట్రాక్టర్ ట్రక్ లో ఉన్న కూలీలు ఐదుగురికి గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన వారిలో అందరూ జగన్నాధపురం గ్రామానికి చెందిన వారే నని తెలిపారు. ట్రాక్టర్ యజమాని అయినటువంటి అలవాల వెంకటేశ్వర్లకి తలకు తీవ్ర గాయాలై నట్లు మహిళలకు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. గాయాల పాలైన కూలీలను చింతకాని ఎస్ఐ 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మహిళా చైతన్యమే సమాజ చైతన్యం

**మధిర రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:**



మహిళలు చైతన్యం పొందినప్పుడే సమాజం చైతన్యవంతమవుతుందని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఇండోర్‌స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా మహిళా ఉపాధ్యాయులకు క్యారమ్స్, షటిల్, టెన్నీకాయిట్, మ్యూజికల్ చైర్స్, స్పూన్ మార్బుల్ పోటీలను నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయురాలు కాజా సునీత అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎస్ఐ లక్ష్మీభార్గవి మాట్లాడుతూ పూర్వకాలంలో మహిళలు కేవలం వంటగదికి మాత్రమే పరిమితమయ్యేవారని తెలిపారు. మహాత్మా జ్యోతిబాపూలే వంటి వారి ఆదర్శాలను పునికి పుచ్చుకొని విద్యావంతులుగా మారి ఈనాడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. సమాజంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకంగా ఉందని కుటుంబ విషయాలను చక్కదిద్దుకుంటూనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను చైతన్యం చేస్తూ భావిభారత పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళా ఉపాధ్యాయులపై ఉందన్నారు. మహిళలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ పి.మనోరమారెడ్డి, యూటీఎఫ్ నాయకులు రాణి, డి.కవిత, రాణి, నాగమణి, కృష్ణప్రియ, రమాదేవి, హసీనాబేగం, శాంతికుమారి, శోభరాణి, సంధ్యలక్ష్మీ, విజయ, వై.స్వాతి, శ్రావణి, ఎం.జ్యోతి, విజయలక్ష్మీ, శిరీష, నాగినేని హైమావతి, నందూరి విజయశ్రీ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, ఇండ్లు ఇవ్వాలి

**మధిర రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:**



అర్హులైన పేదలందరికి ఇండ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కోరారు. మధిరలోని సీపీఎం కార్యాలయంలో శనివారం మధిర మండల, పట్టణ కమిటీల సమావేశం ఓట్ల శంకర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఇండ్లు లేని పేదలు తమకు ఈ ప్రభుత్వంలోనైనా ఇండ్లు వస్తాయని ఆశతో ఎదురుచూడగా ప్రభుత్వం ప్రకటించిన అర్హుల లిస్టులను తప్పుల తడకగా తయారుచేసి అర్హుల కంటే అనర్హులనే ఎంపిక చేస్తూ గ్రామసభల నందు ప్రజా ఆగ్రహానికి కారణమైందన్నారు. అర్హత ఉన్న పేదలందరికి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా ఇల్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర మునిసిపాలిటీలో ఉపాధి హామీ పని కల్పించి పేద ప్రజలకు ఇందిరమ్మ భరోసా కింద నెలకు రూ.12వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మందా సైదులు, పడకంటి మురళీ, పాపినేని రాంనర్సయ్య, షేక్.ఉద్దండుసాహెబ్, గౌడరాజు ధనలక్ష్మీ, వెంకాయమ్మ, బాజినేని వెంకటనర్సయ్య, అంకె శివయ్య, పుచ్చకాయల కిషోర్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతం

**మధిర మార్చి 8 ప్రభాతవార్త :**



మధిర జూనియర్ సివిల్ జడ్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైనది. ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఇన్చార్జి జడ్జి రాళ్లబండి శాంతి లత కోర్టుల పరిధిలో రాజీకి యోగ్యమైన కేసుల పరిష్కారం నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ అదనపు కోర్టు పరిధిలో మొత్తం 298 కేసులు పరిష్కారమయ్యాయి. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి లో మొత్తం 186 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా రూ. 1,69,188 లు జరిమానా విధించారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 112 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, రూ. 57250 లు జరిమానా విధించారు. రెండు కోర్టుల పరిధిలో 298 కేసులను న్యాయమూర్తి రాళ్లబండి శాంతిలత పరిష్కరించారు. ఈ రోజు మధిర కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మధిర మేజిస్ట్రేట్ శ్రీమతి రాళ్లబండి శాంతి లత మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసిన నేరాలను సామరస్యంగా మాట్లాడుకుని, లోక్ అదాలత్ లో రాజీపడవచ్చుని, తద్వారా వ్యయప్రయాసలను తగ్గించుకుని శాంతి సామరస్యాలతో జీవించాలని ఉద్భోదించారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, డి.సుబ్రహ్మణ్యం, డి. జగన్మోహన్ రావు, ఎస్ మోహనదాస్క్మ్మ.రామరాజు, వెంకటరావు, జ్ఞానేష్, రమేష్, విజయ్ కుమార్, శ్రీను,సతీష్, సునీత, సంధ్య కోర్టు సూపరింటెండెంట్స్ ఎంఎస్వీ సత్యనారాయణ , మల్లేశ్వరరావు, శరత్, దివి, దివ్య, వినయ్ , ఏపీపి జన్ను భద్రయ్య,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మధిర మార్చి 8 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి పాల్గొని మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా ప్రసంగించారు. అనంతరం విద్యా సంస్థలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను,విద్యార్థులతల్లిదండ్రులను ఘనంగాసత్కరించారు. ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి,నాగరాజు,పాషా,అజీమ్,భవాని, శశికళ,త్రివేణి తదితరులు పాల్గొన్నారు. పి ఆర్ టి యు యుటిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో పట్టణంలోని టీవీఎం స్కూల్లో, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఉపాధ్యాయులను వైద్యులను మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, ప్రముఖ వైద్యురాలు మనోరమ తదితలను, నూతనంగా ఉపాధ్యాయ వృత్తి లోకి వచ్చిన మహిళ లను ఘనంగా సత్కరించారు.




## స్త్రీలు స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుని మరింతగా ఎదగాలి

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జడ్జి శాంతిలత**

**మధిర మార్చి 8 ప్రభాతవార్త :**



ప్రతి ఒక స్త్రీ సమాజం ఇచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితిలోకి ఎదగాలని న్యాయమూర్తి రాళ్ల బండి శాంతి లత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ సోసియేషన్, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు న్యాయమూర్తి తో పాటు మహిళా సిబ్బందిని న్యాయవాదులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో బహుముఖంగా రాణిస్తున్నారని, స్త్రీ తనకిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా, సమాజం పట్లబాధ్యతాయుతంగా మెలిగి మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో బహుముఖంగా రాణిస్తున్నారని, స్త్రీ తనకిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలిగి మరింత రాణించాలని ఉద్ఘాటించారు. ఆ తదుపరి మధిర బార్ అసోసియేషన్ మరియు కోర్టు సిబ్బంది మహిళా న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**బోనకల్. ప్రభాతవార్త :**



మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం జెండా ఎగురవేసే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల నాయకులు జొన్నలగడ్డ సునీత, మాట్లాడుతూ. ప్రపంచ వ్యాప్తంగా మహిళా మణులు అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నారని మహిళలు విద్య వైద్యం బిజినెస్ అనేక రంగాలలో ముందుండాలని అనేక సమస్యలకు గురవుతున్నారని వీరనారి మల్లు స్వరాజ్యం చిట్యాల ఐలమ్మ జీవిత చరిత్రను తెలుసుకొని ఎటువంటి సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని అన్ని రంగాల్లో ముందుండాలని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, ఉమ్మనేని, కారంగల షేక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళిలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనది

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మహిళా అనేది ప్రకృతి ప్రతిగా అందానికి నిర్వచనం ఇంటికి దీపం ఇల్లాలు అమ్మతాన్ని వర్షించే అమ్మగా అనునయించే అక్కగా అనురాగాన్ని పంచే చెల్లిగా ఆత్మీయతను కురిపించే భార్యగా ఆమె ఒక కుటుంబానికి ఎంత సుపరిచితురాలో మహిళలకు మన దేశంలో అంత ప్రాధాన్యత ఉందని, మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప ఏకో టూరిజం స్పాట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం





ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర అనేది చాలా ముఖ్యమైనదని, పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తమ హక్కులను కాపాడుకోవడానికి ముందుండి ఎన్నో విజయాలు సాధించారని ఒక టీచర్ గా, డాక్టర్ గా, పోలీస్ ఆఫీసర్ గా, పైలట్గా రైతు కూలీగా ఇంటి పనులు చేసే పని మనిషిగా ఇలా అన్ని హోదాలలో కూడా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నది మహిళలే అని అన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సముచిత స్థానాన్ని అందించారని మనం నిత్యం ఆరాధించే విద్యా శక్తి జ్ఞాన శక్తి స్వరూపురాలైన అమ్మవారు కూడా స్త్రీలే అని ,స్త్రీని ఒక దేవతలా చూడడం ఆమెను జాగ్రత్తగా కాపాడుకోవడం అనేది అనాదిగా మన రక్తంలోనే జీర్ణించిపోయిందని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులను సన్మానం చేశారు. దిగ్విజయంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మహిళలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని కూడా జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు సన్మానించి అనంతరం గిరిజన మహిళలు తయారుచేసిన రాగిజావను సేవించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా శక్తి ఉపాధ్యక్షురాలు సుధారాణి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలుపాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :



స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ అండ్ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్‌నంది అవార్డు గ్రహీత డా.బి ఎన్ ఆర్, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ఉపాధ్యాయులను శాలువా మెమెంటోతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ .. మహిళలు నేడు అని రంగాల్లో రాణించాలని కోరారు కృషి పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేయగల సత్తా కలవారు, నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకుంటే భవిష్యత్తులో మహిళాభ్యున్నతి సాధ్యమన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే తన కుటుంబాన్ని బలపరుస్తూ సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కై ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా నష్టపోతున్నాం .. శాశ్వత పరిష్కారం చూపండి

**-పర్ణశాలకు వచ్చిన జిల్లా కలెక్టర్‌తో చిరువ్యాపారస్తుల మొర**

**-దుకాణ సముదాయాలను నిర్మిస్తాం .. అధికారులకు సహకరించండి**

**-చిరువ్యాపారస్తులకు కలెక్టర్ హామీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రతి ఏటా వచ్చే నవమి, ముక్కోటి పర్వదినాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయం పరిసర ప్రాంతాల్లో చిరువ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న వ్యాపారస్తుల దుకాణాలను తొలగించాలంటూ అధికారులు ఒత్తిడి తీసుకురావడంతో తమకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ప్రతి యేటా రుణాలు తెచ్చుకుని వ్యాపారం చేసుకుంటున్న తమకు ఆర్థికంగా నష్టాలు వాటిల్లి అప్పుల పాలు అవుతున్నామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముందు పర్ణశాల గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుతో కలిసి సందర్శించారు. పర్ణశాలకు వచ్చే భక్తులకు గోదావరి పరిసర ప్రాంతాలను ఆహ్లాదంగా తిలకించేందుకు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అడ్డుగా ఉన్న చిరువ్యాపారస్తుల దుకాణాలను తొలగించాలని భక్తులకు ఎటువంటి





అసౌకర్యం కలుగకుండా చిరు వ్యాపారస్తులు సహకరించాలని అధికారులు ఒత్తిడి తేవడంతో అక్కడ పరిస్థితి, స్థితిగతులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ పర్ణశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారస్తులతో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం పట్టణంలో మహిళలకు దుకాణాలను నిర్మించి ఇవ్వామని, కరెంటు ఖర్చు లేకుండా సోలార్ సిస్టం ద్వారా విద్యుత్‌ను చిరువ్యాపారస్తులు వినియోగించుకునేలా ప్రభుత్వమే సహకరిస్తుందని అందుకు చిరువ్యాపారస్తులు అధికారులకు సహకరించి పర్ణశాలలో గోదావరి పక్కన ఉన్న సముదాయాలను తొలగించేలా సహకరించాలని చిరువ్యాపారస్తులకు ఆయన తెలిపారు. దీంతో చిరువ్యాపారుస్తులు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ .. పర్ణశాలకు వచ్చే భక్తులు ప్రభుత్వం నిర్మించే దుకాణ సముదాయాల మీదుగా వెళ్ళి స్వామి వారి దర్శనం అనంతరం తిరిగి దుకాణ సముదాయాల మీదుగా వెళ్ళేలా చర్యలు చేపట్టాలని అప్పుడే తమ వ్యాపారాలు సాగుతాయని ఆయనతో విన్నవించుకున్నారు. ఏ ప్రాంతంలో దుకాణాలను నిర్మించాలో గ్రామస్తులు నిర్ణయించుకుని పది రోజుల్లో తమకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం**

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుమ్ముగూడెం మండలం నివాసి తెల్లం సీతమ్మను పర్ణశాలలో కలెక్టర్ సమక్షంలో మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెల్లం సీతమ్మకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, సీఐ అశోక్‌బాబు, పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, పర్ణశాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో మరింత రాణించాలి

**-విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి**

**-ఈవో పి.వి.రమ**

చర్ల : మార్చి8, ( ప్రభాతవార్త ) :



నేటి సమాజంలో పురుషులతోపాటు మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి ఎంవి రమణ అన్నారు.మహిళా దినోత్సవం మరియు వాణి విద్యానికేతన్ 30వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేసారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని బాగా చదువుకోవాలని సూచించారు.చిన్ననాటి నుండే తల్లిదండ్రులు మంచి బుద్ధులు నేర్పించాలని అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లకు విద్యార్థినీ విద్యార్థుల తల్లులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.విశ్రాంత ఉపాధ్యాయులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పద్మజ మేడమ్ మంచి క్రమశిక్షణతో చదువులు చెప్తున్నారని ప్రస్తుత తరుణంలో స్కూల్ నడపటం అంత సామాన్యమైన విషయం కాదని ఎంతో సమస్ఫూర్తితో ముందుకు సాగడం అభినందనీయం అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకొని పుట్టిన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజా ఉపాధ్యాయురాళ్లు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐఈడి పేలి మహిళకు గాయాలు

చర్ల : మార్చి8, ( ప్రభాతవార్త ) :



ఛత్తీస్ ఘడ్, తెలంగాణా సరిహద్దులోని బీజాపూర్ జిల్లా రాంపురం గ్రామానికి చెందిన కుంజ పాండే అనే యువతికి మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు ప్రమాదవశాత్తు పేలి తీవ్రంగా గాయపడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనకు సంభదించిన వివరాలు ఇలావున్నాయి.రాంపురం గ్రామానికి చెందిన కుంజా పాండే వంట సరకు కోసం సమీపంలోని అడవిలోకి వెళ్లింది.ఈ క్రమంలో భద్రతా బలగాలే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి ప్రమాదవశాత్తు పేలి కుడికాలు తీవ్రంగా గాయమైంది.సంఘటన జరిగిన మూడురోజుల తర్వాత వైద్యచికిత్సల కోసం సమీపంలో చర్లకు రావడంతో విషయం తెలుసుకున్న పోలీసులకు వెంటనే స్పందించి స్థానిక వైద్యశాలలో ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యకోసం 108 సహాయంతో ఏరియా హస్పటల్ తరలించారు.పరిశీలించిన వైద్యులు కుడికాలు తొలగించాలని సూచించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# మహిళా పోలీసు సిబ్బందిని సన్మానించిన ఏఎస్పీ విక్రాంత్

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో గల మహిళా పోలీసు ఉద్యోగులను శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముందుగా కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మహిళ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయలక్ష్మి, స్థానిక మహిళా పోలీసు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్‌టిసి బస్టాండ్‌లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఆర్టీసీ డిపో నందు మహిళా కండక్టర్లు,మహిళా ప్రయాణికులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దాదాపు ముప్పై మంది మహిళా సిబ్బంది, మహిళా ప్రయాణికులు ఉల్లాసంగా ఉత్సాహం గా ఆటపాటలలో పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై విజయలక్ష్మిను ఘనంగా సన్మానించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తిరుపతి, సీఐ గౌతమీ,ఎస్ఎం వీర వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రెజొనెన్స్ శ్రీనగర్ లో మహిళా దినోత్సవ సంబరాలు

### మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్రావు కృష్ణవేణి




ఖమ్మం విద్యా విభాగం మార్చి 8, ప్రభాత వార్త: ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, రాజకీయంగా ఎన్నో అవరోదాలను అధిగమించి వారు పొందిన అద్భుతమైన నైపుణ్యాలను, విజయాలకు సూచికగా ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, మహిళా సాధికారతే దేశాభివృద్ధి అని మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ సిరి సంపదలు, విజయాలు సిద్ధిస్తాయని తెలియజేశారు. నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటీ ప్రపంచంలో నిలవాలని విద్యార్థులలో స్ఫూరిని నింపారు. అందరికి "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ. స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జాయ్, కల్పనా చావ్లా వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్లో బాలికలు ఆత్మ విశ్వాసం, పోటీతత్వం కలిగి ఉండాలంటూ అన్ని రంగాలలో తీర్చిదిద్దాడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేస్తూ అన్ని రంగాలలో మహిళా సాధికారత సాధించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఖమ్మం కల్చరల్ మార్చి 8 ప్రభాతవార్త:



కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం వారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉన్నత విలువలు కలిగిన మహిళలను అవార్డుల ద్వారా సత్కరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అక్షిత ప్రముఖ నాడీ వైద్య నిపుణులు మన రాష్ట్రంలో ఒకే ఒక్క ఏకైక డాక్టర్ . గడప రాధిక , డాక్టర్ ఎస్ వి ఆర్ వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అవార్డులను అందజేశారు . ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ చీమల కోటేశ్వరమ్మ మహిళలను ఉద్దేశించి రాబోయే తరానికి ఆదిశక్తుల్లా మారి మహిళా స్ఫూర్తిని పెంపొందించే విధంగా తయారు కావాలని కోరారు. 60 మందికి అవార్డులను అందజేశారు .

## న్యూ విజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం మార్చి 8, ప్రభాత వార్త:




నగరంలోని న్యూ విజన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబాద్ అలీ తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులను ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సృష్టికి మూలమైన స్త్రీ చేసే త్యాగాలు అమూల్యమైనవని తెలిపారు. కార్యక్రమంలో న్యూ విజన్ విద్యాసంస్థల డైరెక్టర్ సి హెచ్ జి కే కార్తీక్ పాల్గొని ప్రసంగించారు.

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో మహిళా దినోత్సవ సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం మార్చి 8, ప్రభాతవార్త:




ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని న్యూఇరా జాన్సన్ కిడ్స్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ సిరి సంపదలు, విజయాలు సిద్ధిస్తాయని




తెలియజేశారు. నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటీ ప్రపంచంలో నిలవాలని విద్యార్థులలో స్ఫూరిని నింపారు. అందరికి "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ. స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జాయ్, కల్పనా చావ్లా వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. తమ పాఠశాలలో బాలికలు ఆత్మ విశ్వాసం, పోటీతత్వం కలిగి ఉండాలంటూ అన్ని రంగాలలో తీర్చిదిద్దాడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేశారు. ముందుగా స్కూల్‌లోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి

ఖమ్మం మార్చి 8, ప్రభాత వార్త:



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమానికి జి ఉషశ్రీ అధ్యక్షులు పి సుధారాణి కార్యదర్శి సభను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీజ అడిషనల్ కలెక్టర్ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా ట్రెజరర్ రమేష్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, మహిళా కార్యదర్శి పి సుధారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు , కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య , కార్యదర్శి మహేష్ , ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి , కార్యదర్శి పుల్లయ్య , యూటీఎఫ్ రంజాన్ , దేవరకొండ సైదులు , ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ , కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి ,పి ఆర్ టి యు అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు , కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి , జహీరుద్దీన్, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు, బాలాజీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ, అరుణకుమారి, వై మంజుల, నాగేంద్ర కుమారి, శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల , వాసవి రాణి, రాజ్యలక్ష్మి , శైలజ, లావణ్య, లలిత, అరుణ, రమాదేవి, విజయ్ కుమారి, షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారునాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకటరమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, కోడి లింగయ్య, తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తెలుగు మహిళా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 8 ప్రభాత వార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం ఖమ్మం నగరంలోని దానవాయిగూడెంలో తెలుగు మహిళా నాయకురాల ఆధ్వర్యంలో కాలనీలో మహిళల ను పెద్ద ఎత్తున సమావేశపరిచి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వివిధ రంగాలలో కృషి చేసిన 12 మంది మహిళలని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకురాలు రంగిశెట్టి మంగమ్మ తాడిశెట్టి స్వాతి. సిహెచ్ అరుణ .నాగలక్ష్మి . కిలారు ఉమాదేవి .హారిక . లత. రత్నం .అంబిక. రామ తార తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంచనాలతో బానోతు జవహర్లాల్ ఏఆర్ డి ఎస్పి అంత్యక్రియలు

రఘునాధపాలెంమార్చి 8 ప్రభాత వార్త

యాక్సిడెంట్ లో శుక్రవారం చనిపోయిన, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదనల్ గారి తమ్ముడు, బానోత్ జోహార్ లాల్, ఏ ఆర్ డి ఎస్ పి అంత్యక్రియలు, రఘునాధపాలెం మండలం, ఈర్లపూడి గ్రామ నందు వారి సొంత వ్యవసాయ భూమిలో 6 తీవి. కమాండెంట్ బి శివ ప్రసాద్ , అడిషనల్ కమాండెంట్ ఏ అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ కే రషీద్ ఆర్ ఎస్ ఐ ఏ నవీన్ రఘునాథపాలెం మండలం సిఐ, ఎస్.కె. ఉస్మాన్ షరీఫ్ ప్రొఫెషనరీ ఎస్సై తేజేశ్వర్ రెడ్డి గారు ఆధ్వర్యంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగినాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగలేదు ప్రశాంతంగా ముగిసినదిసార్. గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు అభిమానులు, పోలీస్ అధికారులు, 400 మంది వరకు హాజరైనారు.



## మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో**

**మణుగూరుఏరియా జీఎం డి.రాంచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 ః

అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అమ్మ అనే పదం చాల పవిత్రమైందని, అమ్మకు ఎంతో విశిష్టిత ఉందని, అందరూ విశిష్టత కాపాడుకుంటూనే మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని అన్నారు. స్వశక్తితో మరింత పురోగమించాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత ఏరియా అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న గోళ్ల సంధ్య, కేటీపీఎస్ ఇంజనీరు, ప్రముఖ యోగా శిక్షకురాలు సంగీత పవిత్రవార్‌లను



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, కొండాపురం అండర్‌గ్రౌండ్‌మైన్ పీవో వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, డీజీఎం(ఎఫ్అండ్ఏ) అనురాధ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మేకల ఈశ్వర్, అబ్దుల్ రవూఫ్, ఏరియా అధికారులు నబీ, డాక్టర్ శేషగిరిరావు, జె.శ్రీనివాస్, ఓంకారిబాపు, చంద్రకిరణ్, కవిత, సురేష్‌కుమార్, సింగు శ్రీనివాస్, కరుణ, లత, కవిత, కుమారి, యూసఫ్, నాసర్‌పాషా, జమీలాబేగం, సంధ్య, శోభ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అభివృద్ధితోనే దేశ ప్రగతి

**- ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8ః

మహిళ అభివృద్ధితోనే దేశ పురోగతి జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి, ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలెండర్, గృహజ్యోతి ద్వారా ఉచితంగా 200యూనిట్లు, ఉచిత బస్‌ప్రయాణంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను కూడా ప్రజాప్రభుత్వం మహిళలకే అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక



నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, భూక్యా సుగుణ, తాటి సావిత్రి, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఏజెన్సీలో కర్నె రవి సేవలు అభినందనీయం

**-మణుగూరులో మహిళా కార్మికులకు చీరెలు పంపిణీ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8ః



పినపాక ఏజెన్సీ ప్రాంతంలో కర్నె సోమయ్య, నాగమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు కర్నె రవి సేవలు అభినందనీయమని పినపాక నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం కోఆర్డినేటర్ వలససాల వెంకటరామారావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాసరావులు అన్నారు. శనివారం మణుగూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నె సోమయ్య, నాగమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వహకురాలు కర్నె రవి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ, పంచాయతీ మహిళా పారిశుధ్య కార్మికులకు చీరెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మూరుమూల గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రవి సేవలు మరింత విస్తరించాలన్నారు. గోదావరి వరదలు, కరోనా సమయంలో ప్రమాదాన్ని సైతం లెక్క చేయకుండా బాధితులకు కర్నె రవి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రెస్‌క్లబ్ సభ్యులు దామల్ల వెంకన్న, మల్లీడి భాస్కర్, ఈరెల్లి కిషోర్‌కుమార్, స్వచందసంస్థ సభ్యులు కర్నె సురేష్, ధర్మయ్య, బాబూరావు, కర్నె రాములు, మున్సిపల్, పంచాయతీ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు

**- మణుగూరులో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే**

**పాయం భూమిపూజ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8ః

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను నిరుపేద కుటుంబాలకు అందజేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం లంకమల్లారం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు మేలుచేసే విధంగా అన్నిరకాల పథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాల పేదలకు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివసైదులు, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8ః

మణుగూరు నేతాజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు మహిళా ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులను, డాక్టర్లను, పోలీస్ అధికారులను ఘనంగా సన్మానిచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, మహిళలను సన్మానించుకోవడం ఎంతో అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో



శ్రీభార్గవ ఆటోమొబైల్స్ అధినేత ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామ్మూర్తి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వడ్డానం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, శంకర్, శ్రీనివాసరావు, రామిరెడ్డి, తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, భద్రు తదితరులు పాల్గొన్నారు.




## బహుమతులు అందజేత

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 08 :



అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలిచిన తుమ్మలచెరువు గ్రామం, రెండవ బహుమతి గెలిచిన వెంకటాపురం గ్రామం, మూడవ బహుమతి గెలుచుకున్న వెంకటాపురం గ్రామం జట్లువిజయం సాధించడంతో గెలిచిన జట్ల కు షీల్డ్ లను అందజేసి అభినందనలు తెలిపిన భద్రాద్రిజిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ తాటి పూజిత, వెంకటాపురం మాజీ సర్పంచ్ మడకం సాదు, కోరేం రామారావు, బొర్రా శ్రీను, తాటి ఈశ్వర్, తాటి వెంకటేశ్వర్లు, సోయం కృష్ణమూర్తి, తాటి నాగేశ్వరరావు, కోండ్రు రాజు, యువజన నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 08:



మండల పరిధిలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని మహిళా ఉపాధ్యాయురాళ్లు అందరు హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయురాళ్లకువ్యాయామ ఉపాధ్యాయులు ఆటల పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వి.వీరస్వామి మాట్లాడుతూ మహిళా దినోత్సవం యొక్క ఉద్దేశం మహిళా దినోత్సవం జరుపుకోవడానికి దారితీసిన పరిణామాలు, ఎదుర్కొన్న సవాళ్లు, మహిళలు సాధించిన విజయాలు, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధికమించే మార్గాలను, మహిళా శక్తిని గురించి, సమాజంలో మహిళకు ఉన్న స్థానం, గొప్పతనం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులను, వ్యాయామ ఉపాధ్యాయులను, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం ప్రధానోపాధ్యాయురాలు మేరీశ్రీ, అశ్వాపురం ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణి , మల్లెలమడుగు ప్రధానోపాధ్యాయులు గోపి వరప్రసాద్, నెల్లిపాకబంజర ప్రధానోపాధ్యాయులు శంకర్, మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## సమాజం అభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8ః



సమాజ అభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం అని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు నిర్వహించే పాత్ర అమోఘమన్నారు. తొలుత పోలీస్‌శాఖతో పాటు పలు ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**- ప్రగతిశీల యువజన సంఘం తోటకూరి సతీష్**

టేకులపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రతిఘటన పోరాటయోధుడు సుదీర్ఘకాలం న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగినటువంటి రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్ విప్లవ శ్రేణులకు,యువకులు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న పిండిప్రోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రతిఘటన పోరాటమార్గంలో అతి చిన్న వయసులోనే ఆయుధం చేతపుని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలను ఏర్పరచుకొని ఆ దళాలకు అధిపతిగా పేద ప్రజల పక్షాన ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల రక్షణకై పోరాటాలు చేసి, అర్థ శతాబ్ద కాలం అడవి బాటలో పయనించిన దీశాలి అన్నారు.. ప్రజా సమస్యలపై పోరాడుతూనే తన తుది శ్వాస వరకు విప్లవ విప్లవ బాటలో ప్రయాణించాడని కావున ఆయన ఆశయ సాధన కోసం యువతరం ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో మార్చి 11వ తేదీ న జరుగు రవన్న తొమ్మిదవ వర్ధంతి సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం అధ్యక్షుడు భూక్య లక్ష్మణ్, కిషన్, సమ్మయ్య, వినోద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయితీగా సులానగర్ పంచాయతీ ఎంపికైంది

టేకులపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లా నుంచి ఒక గ్రామ పంచాయతీని ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామపంచాయతీ గా ఎంపిక చేస్తుండగా అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీని ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఎంపిక చేయడం జరిగింది.శనివారం ప్రపంచ మహిళ దినోత్సవం ఇందిరా మహిళా శక్తి సంబరాలు 2025 సులానగర్ లోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డిపిఓ చంద్రమోళి, సిడిపిఓ ఎం.తారా, సూపర్వైజర్ బి.నిర్మల మాట్లాడుతూ....మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి స్వయంసేవ సంఘాల ద్వారా రుణాలు పొంది స్వయం శక్తితో ఎదగాలి, బాల్యవివాహలు నిర్మూలించాలి, ప్రతి ఆడపిల్ల కూడా తప్పకుండా చదువుకోవాలి, ఇంట్లో ఆడవారు ఆరోగ్యంగా ఉంటే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుంది కనుక మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. ఈ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలు ముందుండాలనిఅన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పవిత్ర మాట్లాడుతూ జిల్లాలో ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామపంచాయతీగా సులానగర్ గ్రామపంచాయతీ ఎంపిక కావడం చాలా సంతోషం గ్రామ ప్రజలు సహకారాలతో ఇంకా ఎన్నో సాధిస్తామని అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కౌసల్య సింగ్, అంగన్వాడి టీచర్స్ మంగతాయారు, రాజేశ్వరి,పద్మ, ఆశా వర్కర్స్ చంద్రకళ,చైతన్య, గ్రామ పంచాయతీలోని మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ అంతర్జాతీయ దినోత్సవం

ఇల్లందు టౌన్, మార్చి8, ప్రభాతవార్త:

పట్టణంలోని పోలీస్ స్టేషన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై గరేనా, కానిస్టేబుళ్లు శకుంతల, శిరోమణి, సునీత తదితరులు ఉన్నారు.



## రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే: జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లందు, మార్చి 8, ప్రభాతవార్త:



లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్టేనని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. ఇల్లందు కోర్టు ఆవరణంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్లో రాజీ ద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసులకు చట్టబద్ధత ఉంటుందని, పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు. లోక్ అదాలతే అంతిమ తీర్పు అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోర్టు ఆవరణంలో శరత్ మ్యాక్స్ ఐ కేర్ విజన్ నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షలు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం కక్షిదారుల కోసం చేసిన పులిహోర పొట్లాలు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి కె. ఉమ మహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, ఇల్లందు డిఎస్పి, సిఐ, పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆబ్కారి కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

జిల్లా ఆబ్కారి కార్యాలయం ముట్టడికి సేవాలాల్ సేన నాయకులు సిద్ధం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ పిలుపునిచ్చారు. ఇల్లందు మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఇల్లందు నియోజకవర్గంలో యదేచ్ఛగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్న ఇల్లందు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల డబ్బును మద్యం సిండికేట్ వ్యవస్థ లూటీ చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకుండా ఉంటున్నారని ప్రజల కోసం పనిచేస్తామని న్యాయపరమైన శాఖలో పనిచేస్తూ ప్రజల కోసం నిలబడాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు సిండికేట్ వ్యవస్థ కు వంతు పాట పాడటం చాలా దారుణమైన విషయమని అన్నారు. సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాల ద్వారా మరియు ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడి చేసినప్పటికీ మొద్దు నిద్రను వీడకుండా వారి వైపే నిలబడడం వల్ల ఎక్సైజ్ శాఖకు ఒక మచ్చల ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎలక్షన్ సమయంలో బెల్టు షాపులు లేకుండా చేస్తామని ప్రభుత్వం ధరలకే మద్యం షాపులలో ఉండేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ తీరా చూస్తే ఇల్లందు ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎలక్షన్ సమయంలో ప్రజల వైపు మేము ఉంటాము అని చెప్పి ఓట్లు వేసి గెలిచిన తర్వాత మాత్రం ప్రజలకు ఇంతలా అన్యాయం జరుగుతుంటే ఏ ఒక్క పార్టీ నాయకులు కనబడకపోవడం సిండికేట్ వ్యవస్థపై పోరాటం చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. నియోజకవర్గంలో సిండికేట్ వ్యాపారం ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై వెంటనే ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో త్వరలోనే జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కార్యాలయం ముట్టడిస్తామని దీనికిగాను నియోజకవర్గంలో ఉన్న సేవాలాల్ సేన సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షుడు బోడా రమేష్ నాయక్. రవి రాథోడ్, శ్రీను నాయక్, రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా ఆధ్యరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లను సేవా అధ్యక్షురాలు వి.రమ పంపిణి చేశారు. అనంతరం సింగరేణి పాఠశాల నుండి సిఇఆర్ క్లబ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్బంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సెలవు లేకుండా శ్రమించే నిరంతర శక్తి మహిళ అని, నిత్యం కుటుంబం గురించే ఆలోచించే ఏకైక వ్యక్తి అని కొనియాడారు. మహిళలు అన్ని రంగాలలో వృద్ధి చెందుతున్న ఇంకా ఆడమగ బేధలున్నాయని, ఇది తొలిగి సమాన హక్కులు రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఏరియా జియం వి.కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు నేటియుగంలో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళల ఆటలు, పాటలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అదేవిదంగా ఉత్తమ మహిళలుగా ఎంపికైన పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి, సేవా సెక్రెటరీ సులక్షణ, లేడీస్ క్లబ్, సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో పులిహోర ప్యాకెట్ల పంపిణీ

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

పోలీస్ శాఖ అద్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సహకారంతో శనివారం కోర్టులో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను ఇల్లందు కోర్టు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి, డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా వితరణగా అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖ, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కోసం వచ్చే కక్షిదారులకు పులిహార ప్యాకెట్లను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని కోరారు. మహిళలు సమాజంలో అవకాశాలను అందిపుచ్చుకొని ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ. బత్తుల సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, మాజీ ఏజీపీ కలవల సుధాకర్, సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్, ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అను, వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బోనగిరి రవి కిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, పోలీస్ శాఖ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ రైతు సంఘు నూతన కమిటి ఎన్నిక

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 8 ప్రభాతవార్త:**

సిపిఐ అశ్వారావుపేట రైతు సంఘు నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో జరిగిన ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులులు గన్నెన రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ జైనలావుద్దీన్, కోశాధికారిగా దాచేపల్లి వీరభద్రం, అధ్యక్షులుగా కలపాల అంజి, ఉపాధ్యక్షునిగా నూకవరపు వెంకటరమణ, అల్లాడి రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా మూతినేని సుబ్రహ్మాణ్యం ఎన్నికయ్యారు. సిపిఐ రాష్ట్ర సమిఇ సభ్యులు సయ్యద్ సలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాధం, చంద్ర నరేంద్ర, విజయలక్ష్మి, నరాటి రమేష్, విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మియాజానీ భవన్‌లో మహిళ దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 8 ప్రభాతవార్త:**



స్థానిక సయ్యద్ మియాజానీ భవన్‌లో శనివారం మహిళ దినోత్స వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, మహిళా కామ్రేడ్‌లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతీ ఒక్క మహిళ ముందుకు వచ్చి పోరాటాల ద్వారా న్యాయం జరిగేలా చేయాలనిఇ అన్నారు. మహిళ యొక్క ప్రాధాన్యతను గుర్తించి వారిని గౌరవించాలి్సన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, చీపుర్ల సత్యవతి, కణితి శ్రావణి, పి దుర్గ, గద్ద సూర్య కుమారి, షేక్ రసూల్‌బి, ఎం దుర్గ, వేమన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి కళ్యాణ మండపంలో మహిళ దినోత్సవ వేడుకలు

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వాసవిక్లబ్ అశ్వారావుపేట ప్రెసిడెంట్ సత్యవరపు బాలయ్య క్లబ్ తరపున రూ.3వేలు అందజేశారు.

## ఆది నుండి మహిళలు శక్తివంతులు..

### - మహిళా దినోత్సవం లో కోరం లక్ష్మి

**ఇల్లందు, మార్చి 8, ప్రభాతవార్త:**

సీతాదేవి లాంటి వారి నుండి మొదలుకొని అనేకమంది ఆది కాలం నుండే శక్తివంతులని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కోరం లక్ష్మి గుర్తు చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో ఆమె మాట్లాడారు. చెల్లిగా, అక్కగా, తల్లిగా, భార్యగా అనేక పాత్రలను మహిళ పోషిస్తున్నది అన్నారు. మహిళ అన్నిటికీ ఆధారంగా నేటి సమాజంలో ముందు బాగాన ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్రధాని మంత్రిగా దివంగత ఇందిరాగాంధీ దేశాన్ని పాలించిందన్నారు. ఆ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇందిరా గాంధీ దగ్గర నుండి ఇప్పుడు సోనియా గాంధీ వరకు దేశం కోసం పోరాడుతూనే ఉన్నారని కొనియాడారు. మహిళలు ప్రతి విషయంలో వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు కేక్ కట్ చేసి పలువురు మహిళలకు సన్మానం చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనసూర్య, ఉమా, నిర్మల, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్ తదితరులు ఉన్నారు.



## సోషల్ వెల్ఫేర్ స్కూల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మార్చి 8 ప్రభాతవార్త:**



మండలంలోని మందలపల్లిలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈక్రమంలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, విద్య విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు చేశారు. హాస్టల్‌లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే మంచినీటి సమస్య పరిష్కారం కోసం బోరు మంజూరు చేసిన సందర్భంలో త్వరలో మోటర్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్యకు ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. రెండవ శనివారం సందర్భంగా విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులతో ఎమ్మెల్యే జారె ముచ్చటించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చే విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, మార్చి 8 ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన మహిళ దినోత్సఐవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాదించిన విజయాలను తెలియజేశారు. మహిళలు కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్ర బిందువులుగా నిలుస్తున్నారని అన్నారు. చరిత్రను పరిశీలిస్తే రాణిరుద్రమదేవి, సావిత్రీబాయి పూలే, ఇందిరాగాంధీ లాంటి అనేక మంది తమ ప్రతిభతో ధైర్య సాహసాలతో అంకిత భావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికోసం, వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ నేపధ్యంలో పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మహిళ పోరాటాల పలితమే శ్రామిక మహిళ దినోత్సవం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 8 ప్రభాతవార్త:**




మహిళలకు ఓటు హక్కు కావాలని, వారిపై జరుగుతున్న క్రూరమైన దోపిడికి వ్యతిరేకంగా మహిళ కార్మికులు చేసిన పోరాటాల పలితమే అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం అని సిఐటియు జిల్లా కోశాధికారి పద్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ఆహారం, ఆరోగ్యం విద్య మొదలైన బాధ్యతల నుండి తప్పుకోవడం వల్ల మహిళల ఆరోగ్య జీవన పరిస్థితులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అన్నారు. పని ప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, వేతన అసమానతలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, చట్టబద్ద సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, ఐద్వా నాయకులు కటా రాధ, నిర్మల, భారతి, యామిని, నాగమణి, రాజేశ్వరి, రమణ, విజయ, నాగ దుర్గ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమాల త్యాగాల ఫలితమే మహిళ దినోత్సవం

**దమ్మపేట, మార్చి 8 ప్రభాతవార్త:**



మహిళలు అన్నిరంగాల్లో సమానత్వం ఉండాలని ఆనాడు మహిళ ఉద్యమ నాయకులు చేసిన త్యాగాల ఫలితమే అంతర్జాతీయ మహిళ దినోత్సవం అని సిఐటియు జిల్లా కోశాధికారి పద్మ పేర్కొన్నారు. శనివారం మండదలపల్లి సిపిఎం కార్యాలయంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని సోయం సూరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ఆహారం, ఆరోగ్యం విద్య మొదలైన బాధ్యతల నుండి తప్పుకోవడం వల్ల మహిళల ఆరోగ్య జీవన పరిస్థితులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అన్నారు. పని ప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, వేతన అసమానతలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, 33శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను, ఈశ్వరమ్మ, రాణి, కుమారి, జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 8 ప్రభాతవార్త:**

కోడిపుంజు దొంగతనం కేసులో బాధితునిపై అదనపు ఎస్ఐ రామ్‌మూర్తి థర్డ్ డిగ్రీ ఉపయోగించడంపై దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో శనివారం బాధితునితో కలిసి స్థానిక స్టేషన్ ముందు నిరసన తెలిపి సిఐ కరుణాకర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని నారంవారిగూడెంలో ఇటీవల జరిగిన కోడిపుంజు దొంగతనంకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి కరెంట్‌షాక్ ఇచ్చి, చిత్రహింసలు పెట్టిన నేపధ్యంలో స్థానిక స్టేషన్‌లో సిఐను కలుసుకొని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధితులు కలపాల నాగరాజు భార్య విమలలు మాట్లాడుతూ కోడిపుంజు దొంగలించారంటూ అప్పారావు అనే వ్యక్తి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తనను స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ రామ్‌మూర్తి విద్యుత్‌షాక్ పెట్టి దొంగతనం ఒప్పుకోవాలంటూ చిత్రహింసలు పెట్టారని వాపోయారు. వారం రోజుల పాటు ఖమ్మంలో చికిత్సలు తీసుకని వచ్చానని సంవత్సరం పాటు లేవలేని పరిస్థితి ఉందంటూ కన్నీటిపర్యంతం అయ్యాడు. కూలి పనులు కూడా చేసుకోలేని పరిస్థితికి తీసుకువచ్చిన ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకొని పోలీస్‌శాఖ ద్వారా తన కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని అన్నారు. దళిత సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు మాట్లాడుతూ కోడిపుంజు దొంగతనం నెపంతో ఒక దళితుడిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి తీవ్ర వాదిగా ట్రీట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ, రాష్ట్ర డిజిపి ఈ కేసును స్పెషల్ కేసుగా తీసుకొని ఎస్ఐపై చర్యలు తీసుకోవడమే కాకుండా దళితుల పట్ల వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎస్ఐని సర్వీస్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎస్ఐ కరుణాకర్‌ను వివరణ కోరగా కలపాల నాగరాజుపై అదే గ్రామానికి చెందిన అప్పారావు ఫిర్యాదు మేరకు ఎక్వైరీ చేసి దొంగతనం కేసు నమోదు చేయడం జరిగిందని తదుపరి విచారణ డిఎస్పీ చూస్తున్నట్లుగా సిఐ తెలిపారు.



# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

కారేపల్లి,మార్చి 8 ప్రభాతవార్త

_ంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు పంచాయతీ అభివృద్ధి అధికారి మల్లెల రవీంద్రపసాద్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కారేపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ విజయ,రఘుపతి,రజిని,ఫీల్డ్ అసిస్టెంట్ సాయమ్మ, పంచాయతీ సిబ్బంది ఉమా,పద్మ,సుల్తానా,ఆశా వర్కర్ కుమారి,కళ్యాణి తదితరులను ఎంపీఓ ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతను చెప్పే విధంగా అంతర్జాతీయంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవటం అభినందనీయమని తెలుపుతూ వివిధ రంగాలలో మహిళామణులు ఎన్నో విజయాలు సాధించి మనకు స్ఫూర్తిగా నిలిచారని,వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ముందుకు సాగాలని అన్నారు.సమాజంలో సమూలమైన మార్పులు ముందుగా మన కుటుంబం నుండి మొదలైనప్పుడే సాధ్యమని తెలియజేశారు.ముఖ్యంగాఅమ్మాయిలకు చదువు ఎంత ముఖ్యమో చెప్తూ ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలన్నారు.తద్వారానే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిరంజన్,సిబ్బందికొమరయ్య,తిరపయ్య,శ్రీను,గౌతమ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,బిజెపి నాయకులు తురక నారాయణ,ఎస్.కె మతిన్,తాతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రత్యర్థుల దురుద్దేశంతోనే ఆరోపణలు

## న్యాయపరంగానే భూమి కొనుగోలు ఇమ్మడి

కారేపల్లి మార్చి 8 ప్రభాతవార్త

2007వ సంవత్సరంలో 172 సర్వేనెంబర్ గల భూమి నందు మందపాటి శ్రీనివాసరావు దగ్గర 10 గుంటల భూమిని న్యాయపరంగానే కొనుగోలు చేశానని అయితే రాజకీయ ప్రత్యర్థుల దురుద్దేశంతోనే భూ వివాదం సృష్టించి రాజకీయంగా బదనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ తనపై ఆరోపణలు



చేస్తున్న వాదనలో వాస్తవం లేదని ఆ హద్దుల్లో గల భూమి ఎక్కడుందో సర్వే చేసుకోవాల్సిన బాధ్యత విస్మరించి దురుద్దేశంతో తనపై దాడి కి పాల్పడటం ఏమాత్రం పద్ధతి కాదని అన్నారు 2017 సంవత్సరంలో తన పేరు మీద 10 గుంటల భూమి రిజిస్ట్రేషన్ అయిందని తెలిపారు .సుమారు 17 సంవత్సరాల తరువాత రాజకీయ ప్రత్యర్థులు ఒక గిరిజన మహిళకు భూమి ఉందని చెప్పి అమాయక గిరిజన మహిళను నా మీదకి ఉసిగొల్పి రాజకీయంగా నన్ను దెబ్బతీయాలని చేస్తున్నారన్నారు.దీన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు..ప్రతిపక్ష పార్టీల నాయకులు పన్నిన కుట్రలో తమ పార్టీ నాయకులు పడి రాజకీయంగా పలుచని చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఈ వివాదంపై పెద్దమనుషులతోనూ,ఆ పై పోలీస్ స్టేషన్ లో సైతం మాట్లాడుకోవడం జరిగిందని తెలిపారు. ఇరుపక్షాల దగ్గర కాగితాలను పరిశీలించిన తదుపరి ఈ విషయంపై లీగల్ గా తేల్చుకోవాలని పోలీసు వారు సూచించారన్నారు.భూమికి సంబంధించి సర్వే చేపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

మహిళలు ఎదిగగితే సమాజ అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సమాజంలో ప్రతిఒక్కరూ మహిళా సాధికారితకు తోడ్పడాలని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో వైరా శ్రీదత్తసాయి మందిరంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైందని , మహిళలు విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో ముందున్నారని విద్య ఉపాధి వంటి రంగాలు మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని ఆర్థిక సంరక్షణ ఆర్థిక స్వాలంభన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒకవేళ మహిళ విజయవంతురాలు అయితే కుటుంబాలతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని మహిళలు మేధాశకినత చాలా గొప్పదని అన్నారు. కుటుంబం నిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు. నేటి సమాజంలో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్నారని వివిధ రంగాల్లో శైలిలో రాణిస్తున్నారని అంది వచ్చిన అవకాశాలు వినియోగించుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారని అన్నారు. కొన్ని రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలో ఉన్నారని, మహిళలు అన్నింటిలో ప్రాధాన్యత చూపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. రాజకీయాలు పోటీ చేసూనత వివిధ పదవులు అధిరోహిస్తూ ఎక్కడ తాము తక్కువగా లేవని



నిరూపించుకుంటున్నారని అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 5వ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, క్లబ్, మహిళా కోఆర్డినేటర్ గద్దె నీరజతో పాటు పైడిపల్లి శ్రావణి, కేతినేని సరిత, చెరుకూరి అరుణ, చెరుకూరి రాజ్యలక్ష్మి, నల్లమోతు లక్ష్మి, చెరుకూరు నిర్మల, ఏపూరి భారతిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

భారతదేశంలో వ్యవసాయ రంగం ఎప్పుడు ఎన్నడు లేనివిధంగా సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు అన్నారు. శనిఆరం వైరాలో సిపిఐ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ చేసిన అనంతరం గోవిందరావు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో అనుసరించాల్సిన విధివిధానాల కోసం పోరాటాల రూపకల్పనకు ఖమ్మం జిల్లాలో అన్ని రకాల పంటలకు అనువైన కేంద్రంగా ఉన్న వైరాలో కమ్మవారరి కళ్యాణ మండపం నందు ఈ నెల20న తెలంగాణ రైతు సంఘం 21వ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పాలకుల విధివిధానాల వలన వ్యవసాయ రంగం ఈవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని, ఆరుగాలం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం నష్టాల వారిన రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేసి గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా రామకోటయ్య, సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, గారపాటి అశోక్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ఇంటి భూమి విషయమై న్యాయం చేయండి

కారేపల్లి మార్చి 8 ప్రభాతవార్త



తాను కొనుగోలు చేసిన రెండు కుంటల ఇంటి భూమి విషయమై తనకు న్యాయం చేయాలని వాంకుడోత్ హీరా మణి కోరుతున్నారు. కారేపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన నేను ప్రస్తుతం ఖమ్మంలో నివసిస్తున్నట్లు తెలిపారు 1989వ సంవత్సరంలో 163 సర్వే నెంబర్ నందు వాంకుడోత్ కిషన్ సన్నాఫ్ గోపియా పేరుమీద రెండు గుంటల భూమిని తలారి చంద్రప్రకాష్ వద్ద కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఆ భూమికి తూర్పున ఆరున్నర వెడల్పు దారి పడమరన హనుమకొండ రమేష్ ఉత్తరాన ఆర్ అండ్ బి రహదారి దక్షిణాన తలారి చంద్ర ప్రకాష్ భూమి ఉన్నట్లు తెలిపారు. ఆ భూమికి సంబంధించి 2019 వ సంవత్సరంలో చంద్ర ప్రకాష్ ద్వారా వాంకుడోత్ హీరామణి పేరుమీద రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ భూమికి సంబంధించి ఇమ్మడి తిరుపతిరావు తనది అని గొడవ చేస్తున్నట్టు తెలిపారు కాగా భూమికి సంబంధించి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చినట్టు తెలిపారు . ఈ విషయమై పోలీస్ స్టేషన్లో కూడా కేసు పెట్టామన్నారు .కాగా శనివారం అట్టి భూమియందు ఫెన్సింగ్ హద్దులు నిర్ణయించేందుకు వెళ్లగా వారి మనుషులు మమ్మల్ని బయటకు పంపారని తెలిపారు. దీనికి సంబంధించి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

### 13 న వేంకటేశ్వరస్వామి కళ్యాణం

కారేపల్లి : మార్చి 8 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కారేపల్లిలోని సంత ప్రాంగణంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 13వ తేదీన శ్రీ లక్ష్మీ పద్మావతి సహిత వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మార్చి13వ తేదీ ఉదయం10 గంటల 15 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవాలయంలో 13వ తేదీ ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధన పూజ, ద్వార తోరణ పూజ, ఆరగింపు సేవ అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారి ఊరేగింపు కార్యక్రమం పురవీధులలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరుగుతుందని, స్వామివారి కల్యాణ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

### సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ కు సన్మానం

కారేపల్లి మార్చి 8 ప్రభాతవార్త

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మాదారం డోలమైట్ మైన్ నందు పనిచేస్తున్న సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ రేష్మ సుల్తాన్ ను సిఐటి అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహారావు గుర్రం వెంకటేశ్వర్లు శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఉమెన్స్ ఇన్ పబ్లిక్ సెక్టార్ ఎక్సలెంట్ నందు ఉమెన్ ఎంప్లాయ్ గా జాతీయస్థాయిలో ఆరుగురిలో ద్వితీయ స్థాయి అవార్డు గ్రహీతగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్స్ నందు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న రేష్మ సుల్తాన ఎంపికయ్యారు. ఆమెను అభినందించిన వారిలో ఆర్ ఏసయ్య,బి రమేష్, బి.లింగయ్య కేంద్ర నాయకులు వైటీదాస్, అయోధ్య రామ్, సింగరేణి మండల సిఐటియు కన్వీనర్ కే నరేంద్ర తదితరులు ఉన్నారు

## మహిళలను రక్షించుకుందాం మహిళా హక్కులు కాపాడుకుందాం

**- మహిళా సమస్యలపై పోరాడుదాం**

**-మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్**

**ఎస్కె.రంజాన్ బి**

*వేంసూర్,మార్చి 8,ప్రభాతవార్త:*

మహిళలను కాపాడుకుందాం మహిళా సమస్యలపై పోరాడుదాం అని సిపిఐ తెలంగాణ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి పిలుపునిచ్చారు.వేంసూరు మండలం వేంసూరు సిపిఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్కె రంజాన్ బి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం మహిళా సమస్యల మీద తెలంగాణ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని,మహిళలకు ఓటు హక్కు కావాలని మహిళలకు ఆస్తిలో వాటా కావాలని,మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం సిపిఐ నాయకురాలు గీత ముఖర్జీ నాయకత్వంలో పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని,నేటి బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుంది అని



విమర్శించారు.మహిళా సమస్యల కోసం మహిళా హక్కుల కోసం పోరాడుతున్న ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రానున్న కాలంలో కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక మహిళా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం చేయనున్నట్లు తెలిపారు.అనంతరం సీనియర్ మహిళలకు ఘనంగా సన్మానించడం జరిగింది.అదేవిధంగా సిపిఐ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్కె.రంజాన్ బి ,కర్రీ రాజమ్మ,మిట్టపల్లి సత్యవతి,లోకా సామ్రాజ్యం,చిల్లగొల్ల పార్వతి,సూరమ్మ,పిల్లి నిర్మల ఎస్కె సైదాబీ,ఎస్కె సలీమా,కోతాడి వెంకటమ్మ,తుమ్మల అంజమ్మ,సుభద్ర, జయలక్ష్మి,విజయలక్ష్మి,సుగుణ,ఆయేషా,జములమ్మ సలీమా,రాణి ఇందిరా,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాగమయి

**- సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

*కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త*



కల్లూరు మండలం, కప్పలబంధం గ్రామంలో నాగార్జునసాగర్ కెనాల్ రెగ్యులరేటర్ నందు గోదావరి, కృష్ణ కలయిక నీళ్ళ ఎత్తిపోతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, పసుపు, కుంకుమను నీటిలోకి వదిలారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, మామిడి శ్రీనివాసరావు, పెద్దబోయిన నరసింహారావు, బందెల రాధాకృష్ణమూర్తి, జెకే. కృష్ణయ్య, జక్కు సుబ్బారావు, శ్రీను, శ్రీనివాసరావు, తండు రాములు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త*

కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ అంగన్‌వాడీ వర్కర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, మహిళల స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని కోరుకుంటూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పసుమర్తి చందర్‌రావు మాట్లాడుతూ మన భారతదేశ కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే పేరుగాంచిందని, దానికి కారణం మహిళలే అన్నారు. ప్రతి ఇంటికి ఆడదే వెలుగు, ప్రతి పురుషుని వెనుక ఒక మహిళ వెన్నుముకగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయిని, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చందర్‌రావులను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



## ఆరుగురు వ్యక్తులపై పోలీస్ కేస్ నమోదు

*పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త*

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, జీఎస్టీ రూపంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, కమీషన్‌లకు కక్కుర్తి పడుతూ, అన్నం పెట్టిన సంస్థకు సున్నం పెడుతూ, భద్రాచలం నుండి దొంగదారిలో ఆరు ద్విచక్ర వాహనాలను తీసుకొచ్చి వియం. బంజర్ షోరూమ్‌లో విక్రయిస్తున్న చైతన్యరెడ్డిపై, అందుకు సహకరిస్తున్న భద్రాచలానికి చెందిన డీలర్‌తో పాటు మరి కొంత మందిపై శనివారం వియం. బంజర్ పోలీస్‌లు ప్రాథమిక విచారణ జరిపి, దొంగ దారిలో తీసుకువచ్చిన వాహనాలను సీజ్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కారకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

*పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త*



అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను శనివారం పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని టేకులపల్లి, లంకాసాగర్ క్రాస్ రోడ్‌లో పెనుబల్లి ఐద్వా మండల కమిటి ఆధ్వర్యంలో సీడ్స్ ఫ్యాక్టరీలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, ఐద్వా మండల నాయకులు మిట్టపల్లి నాగమణి, నాగేశ్వరి, ప్రజా సంఘాల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

*సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో మంచినీటి పైపులు లీక్ అవటంతో త్రాగునీటి సమస్య రెండు రోజుల నుండి నెలకొంది. గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి పైపులు వేయటం వల్ల పంచాయతీ పైపులు కొన్ని లీక్ అవటంతో ప్రజలకే సకాలంలో త్రాగునీరందుక ఇబ్బందులు పడుతున్నారు. ఈ త్రాగునీటి పైపులు గ్రామంలో ఎక్కడ లీక్ అవుతున్నాయో గ్రామపంచాయతీ కార్యదర్శి కె.వి జోగారావు ప్రత్యేక చర్యలు తీసుకొని జెసిబి సహాయంతో ఎక్కడ లీక్ అవుతున్నాయో తవ్వించి పైపులకు జాయింట్ లేసి ప్రజలకు తాగునీరు అందించే పనిలో నిమగ్నమయ్యారు. జెసిబి ద్వారా మట్టి తీయడంతో ప్రధానమైన రహదారి వద్ద పురాతనమైనటువంటి ఈ త్రాగునీటి పైపులు దెబ్బతిని లీక్ అయితున్నట్టు గుర్తించి అక్కడ జాయింట్లు వేయటం జరిగింది.




## విశ్వశాంతి లో మహిళా దినోత్సవ వేడుకలు

**- ఉపాధ్యాయులను సత్కరించిన యజమాన్యం**

*సత్తుపల్లి మార్చి8 ప్రభాతవార్త:*



సత్తుపల్లి లోని విశ్వశాంతి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఒకప్పుడు మహిళల హక్కుల కోసం జరిగిన ఉద్యమ స్ఫూర్తికి చిహ్నా 1975 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులకంటే దీటుగా రాణించడం అభినందనీయమన్నారు. సమాజ పురోగతిలో స్త్రీ పాత్ర అనిర్వచనం అన్నారు. దేశ చరిత్రలో రాజ్యాలను ఏలిన రాణి రుద్రమ మొదలుకొని, భారతదేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ, అంతరిక్షంలో అడుగుపెట్టిన భారత తొలి మహిళ కల్పనా చావ్లా, భారత్లో మహిళా విద్యకు పాల్పడిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే... ఇలా ఎందరో మహిళలు మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, సమాజ తన వంతు కృషి చేశారని కొనియాడారు.

## సత్తుపల్లి డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళలను సన్మానించిన డిఎం**

*సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సత్తుపల్లి డిపో గ్యారేజ్ ఆవరణలో డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సత్తుపల్లి సిడిపిఓ కనకదుర్గ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యమని ఆమె ఈసందర్భంగా తెలిపారు. డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజాభివృద్ధి చెందాలంటే మహిళలు ముందుగా అని రంగాలలో ముందుండాలని అందుకు ప్రతి ఒక్కరూ కఠోర దీక్షతో విద్యలో ముందుండాలని తద్వారా మహిళా సాధికారిత సాధ్యమవుతుందని అన్నారు. ఇంటిలో పిల్లలకు మొదటి గురువు తల్లి అని ఆకాశమే హద్దుగా మహిళలు దూసుకుపోతున్నారు అని డిపో మేనేజర్ తెలిపారు. ముందుగా డిపో ఆవరణలో మహిళ ఉద్యోగులకు స్పూన్ గేమ్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ప్రతిరోజు బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులను ఘనంగా సన్మానించారు. దీనితోపాటు ఉత్తమ మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులతో పాటు ఏ డి సీలు, సూపర్వైజర్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా హక్కులపై రాజీలేని పోరాటం

**కూసుమంచి, మార్చి8 (ప్రభాతవార్త) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం కూసుమంచి మండల కేంద్రం రెండు సెంటర్లలో ఐద్వా, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం నాయకురాలు తాళ్ళూరి అనిత, సీపీఎం నాయకులు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు వ్యతిరేకంగా సమాన హక్కుల కోసం పోరాడుతూ తమ వ్యక్తిత్వాన్ని



కాపాడుకుంటూ కుటుంబంలో తమ వంతు పాత్ర పోషిస్తూ తల్లిగా, చెల్లిగా, గృహిణిగా సమాజంలో మార్పు కోసం తన కుటుంబం నుంచే తన పిల్లల్ని ఈ సమాజంలోని అసమానతలని అలాగే ఆర్థిక లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా పోషించాలని సూచించారు. తమ కుటుంబం నుంచే మరొక పుచ్చలపల్లి సుందరయ్య లాంటి ఆదర్శమైన వ్యక్తిని తయారుచేయాలని కోరారు. అనంతరం బిక్కసాని విజయ, దార సోనీ, బెల్లం నాగమణి తదితరులు మాట్లాడారు. రానున్న కాలంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, మహిళా సంఘం సభ్యులు కమలమ్మ, రాంబాయి, లక్ష్మీకాంతమ్మ, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

# గంగబండతండాలో ఘనంగా మహిళా దినోత్సవం

**కూసుమంచి, మార్చి8 (ప్రభాతవార్త) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం కూసుమంచి మండల గంగబండతండా పంచాయతీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఒక ఇంట్లో మహిళ సంపూర్ణ విద్యావంతురాలు అయితే ఆ ఇంట్లో ఏ లోటు ఉండదని సూచించారు. మహిళలు ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ రంగాలలో సమానత్వం



సాధించి, రాణించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను సమీకరించి వారందరినీ ప్రత్యేకంగా శాలువాలతో ఘనంగా సత్కరించి, గంగబండతండా గ్రామంలో మహిళా శక్తికి నిదర్శనం నేటి ఈ కార్యక్రమం అన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఎం సంధ్యను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంధ్య, అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ఉన్నతంగా రాణిస్తున్నా ఇంకా అనేక చోట్ల మహిళలపై దాడులు, అవమానాలు జరుగుతున్నాయని వాటిని నివారించాలంటే ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేసి, కోర్టులలో జాప్యం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టీ రాజమ్మ, వీ విజయ, ఆశాలు బీ బూబమ్మ, బీ విజయ, వీవోలు బీ విజయ, వీ అరుణ, సీనియర్ మేట్ బీ జ్యోతి, అంగన్వాడీ ఆయాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రికి మహిళలు అండగా నిలవాలి



**నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

మహిళా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడికి మహిళలు అందరూ అండగా నిలవాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు బిజేపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచారు. అలాగే, మహిళలకు గాజులు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషనులు కలి ్పంచిన ప్రధాన మంత్రి నరేంద్రమోడికి మహిళలు సపోర్ట్‌గా ఉన్నారని ఆయన చెప్పారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అందరూ ఆర్థికంగా ఎదగాలి

**నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**



నేటి ఆధునిక సమాజంలో మహిళలు అందరూ ఆర్ధికంగా ఎదగాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామసభలో గ్రామ పంచాయతీ మహిళా సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశవర్కర్‌లకు ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహిళలు అందరికి చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పావురాల శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి నిల్వ ఉంచిన రైతులకు వడ్డీ లేని ఋణాలు



**ఖమ్మం రూరల్ మార్చి 8 ప్రభాతవార్త:**

మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల కోల్డ్ స్టోరేజ్ నందు మిర్చి నిల్వ ఉంచిన బస్తాలపై రైతు బంధు పథకం కింద 180 రోజుల వరకు వడ్డీ లేని రుణాలను శనివారం ఛైర్మన్ భైరు హరినాథ్ బాబు పాలక వర్గ సభ్యుల తో కలిసి రుణం పొందిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఛైర్మన్ భైరు హరినాథ్ బాబు మరియు పాలక వర్గ సభ్యులు రుణం పొందిన మహిళా రైతులను పాలక వర్గ మహిళా సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు ముత్యం క్రిష్ణా రావు,కర్లపూడి భద్రకాళి. వంగూరి రవి, ఉప్పుగండ్ల ప్రసాద్, కన్నెటి జ్యోతి, నల్లమల ప్రతాప్, ధరావతు బాబు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో మహిళా దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు., లింగ సమానత్వంతో పాటు ప్రతీ రంగంలోనూ మహిళలు ముందుకు సాగాలని, మహిళలందరికీ గౌరవం ఇవ్వాలని అన్నారు. మహిళా వైద్యులను, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువరణ్, డాక్టర్ స్పందన పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మంత్రి పొంగులేటికి మాదాసు ధన్యవాదాలు..

**కూసుమంచి, మార్చి 8 (ప్రభాతవార్త) :**

కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. మూడు నెలల్లోనే నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5.50 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మండలానికి ఇటీవల కాలంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేపించడం తో పాటు విద్యార్థులకు జూనియర్ కళాశాలను నిధులు మంజూరు చేపించి కూసుమంచి మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. జూనియర్ కళాశాల వల్ల నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఆదర్శం చాటుకున్న ఏఈ ప్రభాకర్ రావు

**ఖమ్మం రూరల్ మార్చి 8 ప్రభాతవార్త:**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి కోతుల గుట్ట సబ్ స్టేషన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు తన నిరాడంబరతను శనివారం చాటుకున్నారు. తన కుమారుడు, కుమార్తె జిల్లా మానస్, మాన్విత ఐదవ పుట్టినరోజు వేడుకలను పెద్ద తండాలోని మేఫీ మానసిక వికలాంగుల కేంద్రంలోని దివ్యాంగుల మధ్య జరిపించారు. అనంతరం ఆ చిన్నారులతో దివ్యాంగులకు అన్నదానం చేపించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జిల్లా జ్యోతి, బంక లాలమ్మ, విద్యుత్ శాఖ సిబ్బంది ప్రసాద్, మేఫీ నిర్వాహకురాలు ప్రమీల , ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వివక్షత, అణచివేతల పై ఉద్యమించాలి

**నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**



సామాజిక వివక్షత, శ్రమదోపిడి, దాడులు, అణిచివేతల పై మహిళలు అందరూ సంఘటితంగా ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ఐద్వా మండల కమిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మితో పాటు పలువురు మహిళలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బండి పద్మ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ స్పూర్తిగా నిలుస్తున్నా వారు చేస్తున్న రంగాలలో అనునిత్యం సామాజిక వివక్ష, శ్రమదోపిడి, దాడులు, వేధింపులు అణచివేతలకు గురౌతున్నారని ఆమె అన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాల పై మహిళలు అందరూ చైతన్యవంతులు కావాలని, తద్వారా తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల, నాయకులు కూచిపూడి శ్రీదేవి, కోటేశ్వరి, ఎడవల్లి సైదమ్మ, స్వరూప, భద్రమ్మ, ఉమ, జానకమ్మ, బాజా వనజ, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టాలు ఇచ్చింది స్థలాలు ఇవ్వలేదు

## బీఆర్ఎస్ స్థలం లేకుండానే పట్టాలు ఇచ్చింది

## నేటి కాంగ్రెస్ పట్టాలు ఇచ్చి హామి నిలబెట్టుకోవాలి

### ఇండ్లు లేని నిరుపేదలు డిమాండ్

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి స్థలం లేని పేదవాళ్లు ఉండటానకి వీళ్లు లేదు. అలాగే ప్రభుత్వమే స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుంది. పేదవాడి ఇంటి కలను నెరవేరస్తుంది. ఈ మాటలు అన్నదో ఎవరో కాదు పదహారేళ్ల క్రితం సమైక్య రాష్ట్రంలో ఉన్న ఖమ్మం జిల్లా పేదవాళ్లకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇది. కాంగ్రెస్ అధికారం కోల్పోయి రాష్ట్రం రెండుగా విభజన జరిగి పదేళ్లు పూర్తయి నేటికి 12ఏళ్లు కావస్తున్నా ఉమ్మడి జిల్లాలోని ఖమ్మంతో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో వేలాది మందికి పట్టాలు ఇచ్చారే కాని స్థలాలు ఇవ్వలేదు. నేడు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆ పట్టాలు చిత్తుకాగితాలుగానే మిగిలిపోయాయి గాని పదహారు ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న పేదలకు ఇంటి స్థలాలు మాత్రం చూపలేకపోతున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో 2008లో పట్టణాన్ని మూడు యూనిట్లుగా విభజించి వార్డులు వారిగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలతో లబ్ధిదారులను ఎంపిక చేశారు. తొలి విడత ఖమ్మంలో 1500 మందికి పట్టణంలోని వెంకటగిరి సమీపంలో ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలిచ్చారు. రెండవ విడతలో 2009లో 3900 మందికి రఘునాధపాలెం రెవిన్యూ పరిధిలో 218 సర్వేనెంబర్‌లో ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తూ పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కొక్క లబ్ధిదారునికి 75గజాలు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు పట్టాలో చూపించారు. 3వ విడతగా 3900 మందికి శివాయిగూడెంలో ఇండ్ల స్థలాలను పేదలకు కేటాయించారు. మొదటి విడత మినహా ఏళ్లు గడిచినా రెండు మూడు విడతల్లో లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు నేటికి కేటాయించలేదు. అలాగే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పేరుతో పట్టా సర్టిఫికేట్లు ఇచ్చింది. ఇంటి స్థలాలు కేటాయించి ప్లాట్లకు నెంబర్లను కూడా ఇచ్చింది. ఎక్కువ మంది లబ్ధిదారులు ఆర్థిక స్థోమత లేక 218 సర్వే నెంబర్‌లో ఖాళీ స్థలాల్లో పర్మినెంట్ కాదు కదా ఆర్థిక స్తోమత లేక రేకులతోనైనా గుడిసెలు వేసుకోలేకపోయారు. ఇదే దశలో 218 సర్వేనెంబర్ భూములు మీదుగా నాగపూర్ అమరావతి జాతీయ రహదారి పేరుతో ఈ భూములపై మార్కింగ్ వేశారు. దీంతో ఈ సర్వేనెంబర్‌లో ఇచ్చిన భూములన్నీ జాతీయ రహదారి క్రింద కోల్పోడమే కాక ఇవి ప్రభుత్వ భూములు కావడంతో ఆ భూములు ఇచ్చిన ప్రజలకు కనీసం పరిహారం అందే పరిస్థితి కూడా లేకుండా పోయింది. అలాగే ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, మధిర, సత్తుపల్లి, వైరా తదితర ప్రాంతాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చారు కాని దశాబ్దకాలం దాటిన ఇండ్లను నిర్మించలేకపోతున్నారు. కాంగ్రెస్ పాలనలో 2007, 2008లో పట్టాలు ఇచ్చి కాంగ్రెస్ అధికారం కోల్పోయి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన పదేళ్లలో కూడా ప్రజలకు ఇవ్వలేదు. అలాగే తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు కావస్తున్న ముగ్గురు మంత్రులు కూడా జిల్లాలో పేదలకు ఇచ్చిన ఇండ్ల పట్టాలకు స్థలాలు చూపించలేకపోతున్నారు. పట్టాలు ఇచ్చి చేతులు దులుపేసుకున్నారని ఆ నిరుపేదలు వాపోతున్నారు. మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని చెబుతున్నప్పటికి పేదలు నమ్మే స్థితిలో లేరు. మొదట గతంలో పదహారు ఏళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీల ప్రకారం ఖాళీ పట్టా సర్టిపికేట్లకు స్థలాలు చూపి కొత్తవాటికి కొత్త పధకాన్ని మొదలు పెట్టాలని గృహ సౌకర్యం లేని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోంది

- మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తోంది..
- పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాలం వెళ్లదీస్తోన్న కాంగ్రెస్ ..
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి






కొత్తగూడెం టౌన్, మార్చి 8 – ప్రభాతవార్త:

మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తోందని, పూటకో మాట.. గంటకో మంత్రి ప్రకటనలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోన్నదని, మోసపూరిత హామీలతో మహిళలకు ఆశచూపి కాంగ్రెస్ అందలమెక్కిందని, మహిళా దినోత్సవం నాడు మహిళలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలతో కలిసి సీతాలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8లోగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంతో పాటు 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10,000 పోస్టు కార్డులను సోనియా గాంధీకి పంపించనున్నారని, ఇదే రీతిలో భద్రాద్రి కొత్తగూడెంలోని మహిళా లోకాన్ని ఏకం చేసి సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, సరేందర్, ఖాజాభక్ష్, షరీఫ్, లావుడ్యా సత్యనారాయణ, జి.శ్రీనివాస్, షమ్మీ, మాజీ కౌన్సిలర్ వేముల ప్రసాద్, మద్దెల సుధీర్, మధు, సురేందర్, శ్రీను రాజారాణి, భారతి, రాజమ్మ, రాణి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో6తో పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం

## - పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:



ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో ప్రవేశపెట్టినటువంటి జీవో ఎంఎస్ నెంబర్ 6ను అనుసరించి ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు నైట్ వాచ్మెన్ పోస్టులను న్యూమరైజ్ చేస్తూ కారుణ్య నియామకం వారికి జూనియర్ అసిస్టెంట్లుగా నియమించడం వలన మా పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు అన్నారు. అన్ని అర్హతలు కలిగి ఉన్నా ప్రమోషన్స్ లేక 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వారు ఉన్నారు. వీరిని గురించి పట్టించుకునే నాధుడే లేడు ప్రస్తుతానికి ఉన్న పోస్టులను భర్తీలు చేయకుండా న్యూమరైజ్ చేయడం వలన ఉన్న వారి మీదనే పని భారం పెరుగుతుంది. ఇప్పుడు పరిస్థితులను బట్టి జిల్లా పరిషత్ కార్యాలయాలలో నైట్ వాచ్మెన్ పోస్టు లేవు అటువంటి పరిస్థితులలో నైట్ వాచ్మెన్ లను అపాయింట్ చేయడానికి బదులు ఉన్న పోస్టులను న్యూమరైజ్ చేయడం సమంజసం కాదు గతంలో మండలానికి నలుగురు ఆఫీస్ సబార్డినేట్లు పనిచేసేవారు ప్రస్తుతం ఒక మండలంలో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు ఇక్కడ ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను భర్తీ చేయకుండా న్యూమరైజ్ చేస్తే ఉన్నవారే ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు, రాష్ట్రం సంఘం కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డాక్టర్ చైతన్య



పాల్వంచ టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:

మహిళలందరూ పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణించాలని శ్రీకాంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి వి ఎన్ చైతన్య పిలుపునిచ్చారు. సిపిఐ అనుబంధం మహిళ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాల పట్ల, ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేటి సమాజంలో వివాహ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని, యుక్త వయసులో ఆకర్షణలకు గురి కాకుండా సరైన జీవన మార్గాన్ని అనుసరించడం ఎంతో అవసరమని అన్నారు. తల్లితండ్రులు తమ కూతుర్లను చదువు వైపు అడుగులు ముందుకు సాగేలాగా చొరవ చూపాలని, ప్రతి మహిళ ఆర్థిక సౌలంబన దశగా అడుగులు వేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వివేకా సింధు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీశంశెట్టి పద్మజ అనంతరం కేకే కట్ చేసి, పలువురు శ్రామిక మహిళలను మున్సిపల్ కార్మికురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకులు గాలి పద్మ, లక్ష్మీ, మేరమ్మ, హైమా, సింధు, లక్ష్మి, పి పద్మ, రమ, నాగమణి, ఈశ్వరమ్మ, బాదమ్మ, అమ్మి, భాను, ఊక లక్ష్మి, హేమలత, వాడే లక్ష్మి, సర్పలక్ష్మి, మాజీ సర్పంచ్ వగెల పద్మ, రాజమ్మ, ముత్తమ్మ మల్లమ్మ సుశీల విజయ కుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



పాల్వంచ టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:

స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లోని త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ నేత్రత్వంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయునులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. సృష్టిలో అతివకు ఉన్న స్థానం చాలా అమూల్యమైనదని, ఆ స్థానానికి సరిసమానంగా ఎవరూ లేరని పాఠశాల ఉపాధ్యాయునులను, విద్యార్థుల తల్లులకు ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చేలా పాఠశాల ఉపాద్యాయునులకు, విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. తరువాత మహిళా ఉద్యోగులంతా ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు , సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ గారు పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత ఇంచార్జ సురేష్ , పాటశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

పాల్వంచ టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:



నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకులపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సులోచనారాణి చేతుల మీదుగా బ్యూటీషియన్ కోర్స్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో నవ లిమిటెడ్ సి ఎస్ ఆర్, ఏ జీఎం ప్రసాద్ , స్వాతి, శ్రీహరిత, శోభా నవ మహిళా సాధికార కేంద్రం టీచర్స్ ని సత్కరించారు. అనంతరం డా. బి సులోచనరాణి గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.అరుణ, కవిత, స్వరూపరాణి. శిరీష మరియు వివిధ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# గుంపు గ్రామాల నీటి ప్రధాత



**కొత్తగూడెం అర్బన్, - ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లాకు 100 కిలోమీటర్లు ఇరువైపుల వున్న గంపు గ్రామాలలో నీటీ కోరత చాలా వున్నది. అక్కడి ప్రజలు భూమిని అయితే చదును చేసుకొని పంటలు వేసుకుంటున్నారు. కానీ వారికీ నీరు ఎల్లా ఆదా చేసుకోవాలి. ఎలా కాపుడుకోవాలి అనేది తెలీదు. ఆ సమయంలోనే వైడీవో సంస్థ అధినేత చల్లా కృష్ణ 2015 నుంచి ఈ సంస్థ ద్వారా ఇలాంటీ కార్యక్రమాలు ఎన్నో చేసింవున్నారు. అయిన అక్కడికి ప్రజలకీ నీరు లేకుండా ఇబంది పడుతున్న వారిని చూసి వారికీ సరి అయిన ఇంకుడు గుంతలు వునట్లు అయితే వాన నీరు, కానీ బోర్ నీరు కానీ అందులో సమృద్ధిగా నింపుకొని వాటిని అవసరం వున్నపుడు రైతుకి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని గ్రహించి ఏయే ప్రాంతంలో ఇంకుడు గుంతలు కావాలో వారి టీమ్ నుండి సర్వే చేయుంచి స్వయంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ని కలిసీ వారి సమస్యలు వివరించి ఫారెస్ట్ అధికారులకు వినతి పత్రము అందించి అనితర సాధ్యం అవుతున్నటు వంటి పని సుసాద్యం చెసి రైతు లేకపోతే దేశం లేదు అని వారి మాటలలో. చెపుతు ఐటీసీ సహకారంతో ఈ పనులు మేము విజయవంతం గా పూర్తి చేస్తున్నాము అని చెప్పుకొచ్చారు. ఇందులో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దుష్యంత్ కుమార్, స్పెషల్ సీవో నాగరాజు, రేగళ్ల రవి పాల్గోన్నారు.

# సింగరేణి యాజమాన్యమే వీకేవోసీని నడిపించాలి

**కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా పరిధిలో లో గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో జి.ఎం ఆఫీస్‌లో జనరల్ మేనేజర్ శాలెం రాజును ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది, వి.కే, ఓసి ప్రాజెక్ట్ ప్రైవేట్ పరం చేయకుండా సింగరేణి సంస్థ ద్వారానే ప్రారంభించాలని ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబాలు ఎదురుచూస్తున్నారు. ఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు, ఫేస్1 అనుమతులు వచ్చి చాలా రోజులు అవుతున్న త్వరలో ఫేస్2 పర్మిషన్ వస్తదని, అది ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా ఓబి వెలికి తీయడంతో పాటు బొగ్గు ఉత్పత్తి పనులు కూడా ప్రైవేట్ కాంట్రాక్టు కు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఉద్యోగులం ద రీతో పాటు డిప్యూటేషన్ మీద సత్తుపల్లికి వెళ్లిన,



మరియు ఇతర ఏరియాలకు వెళ్లిన ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఓసిపి త్వరగా స్టార్ట్ చేస్తూ సత్తుపల్లి లో ఉన్న ఉద్యోగులందరినీ త్వరగా వెనక్కి వచ్చే విధంగా చూడాలని, వెంకటేష్ ఖని మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు సింగరేణి సంస్థ ద్వారానే నడపాలని ప్రైవేట్ పరం చేసినచో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా ఆందోళనలను చేపడతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బీముడు,ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, శనగరపు కుమార్, కే నట్రాజ్, బ్రాంచ్ నాయకులు, కాసర్ల సమ్మయ్య, గోల్కొండ నవీన్, ఎం కొమురయ్య, కలవల శ్రీనివాస్, నాయకులు వై.శంకర్రావు, నాగ మోహన్,ఎస్డి.యాకుబుద్దీన్,పృథ్వి సాయి బాబుదిన్, కే కుమార్, కాజా పాషా, కొప్పుల కుమార్, శ్రీహరి, క్రాంతి కుమార్, సత్యనారాయణ, జడల చంద్రశేఖర్, ఎర్రబల్లీశ్వరరావు, సాంబమూర్తి, సాంబయ్య, రామస్వామి, సంపత్ కుమార్, భరత్, లెనిన్ బాబు,.బి.ప్రసాద్, చిరంజీవి, కొండలు, ఎన్.శంకర్, డి.శ్రీనివాస్, ఈ శ్రీనివాస్, వీరన్న, జాడి ప్రసాద్,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొనడం జరిగింది.

# సమష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు.. హక్కులు కాపాడుకోవాలి

**- సముచిత స్థానం కోసం మహిళాలోకం ఉద్యమించాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:**

సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు



జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం

**- కమిటీ సభ్యుల సమావేశంలో చైర్మన్ "బండారు"**

మధిర మార్చి 8 ప్రభాతవార్త :



మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా మార్కెట్ అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందని చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం చైర్మన్ బండారు నరసింహరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ యొక్క 202526 సంవత్సరపు బడ్జెట్ అంచనాలపై చర్చించారు. రైతుల కోసం గతంలో పెట్టిన రైతుబంధు పథకం యధావిధిగా కొనసాగించాలని,మధిర మార్కెట్ ను రెగ్యులర్ మార్కెట్ గా మార్చుటకు,కొత్త గోడౌన్ ల నిర్మాణం,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం,సోలార్ ఎనర్జీ ఏర్పాటు సాధ్య సాధ్యాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రతిపాదనలను సిద్ధం చేసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వారి తోడ్పాటుతో మధిర మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయుటకు అంగీకారం తెలుపుతూ తీర్మానించారు. కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శి కె.చంద్రశేఖర్, డి.దినేష్ కుమార్,బిడ్ క్లర్క్ సి హెచ్. బాలాజీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

**- మధిరలో మాదిగల డప్పు ప్రదర్శన**

మధిర మార్చి 8 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కాకముందే తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్ చేసారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం నియోజకవర్గ కేంద్రంలో మాదిగల డప్పు ప్రదర్శన నిర్వహించారు.డప్పు ప్రదర్శన వైఎస్ఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్ 1 , గ్రూప్ 2 ,గ్రూప్ 3,బీజూవీ , [illegible] మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య అన్నారు. తక్షణమే ఉద్యోగ నియమకాల ప్రక్రియ నిలిపి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, అలాగే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు రత్నాకర్ మాదిగ, రాష్ట్ర నాయకులు చిలక నాగరాజు మాదిగ, ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకులు కోట హనుమంతరావు మాదిగ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:

జగిత్యాల లో శివరాత్రి పండుగ సందర్భంగా విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న ఆశా వర్కర్ పై అత్యాచారం చేసి, దాడికి గురి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిఐటియూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జిలకర పద్మ లు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. శివరాత్రి పండుగ సందర్భంగా విధులు నిర్వహించి ఇంటికి వెళ్తున్న ఆశా వర్కర్ పై జగిత్యాలలో అత్యాచారం చేసి దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వం విధులు నిర్వహిస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు లలిత ,రమాదేవి, శివమ్మ,పాప,మమత, మద్దతు తెలిపిన ఐద్వా నాయకులు లక్ష్మి, లీలావతి, పూర్ణ, కనక శ్రీ ,రమణ, సుబ్బలక్ష్మి నాగలక్ష్మి, అజయ్ కుమార్ ,డి రాఘవయ్య, ఆది వెంకన్న ,తది తరులు,పాల్గొన్నారు

## వేంసూర్ మండలంలో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వేంసూర్,మార్చి 8,ప్రభాతవార్త:



వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో శనివారం రోజు 262.50 లక్షల సి ఆర్ ఆర్(ఎస్ సి పి)నిధులతో అంతర్గత సీసీ రోడ్లు మరియు డ్రైన్లు లకు మరియు దిద్దుపూడి గ్రామంలో 107.00 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, ఎంపీడీవో రాజారామ్ పంచాయతీ సెక్రెటరీ,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి నిధులతో ప్రార్థన మందిరాలకు ఎమ్మెల్యే భూమి పూజ

సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గనిలో సర్వస్వం కోల్పోయి నా కొమ్మేపల్లి బాధితులకు సత్తుపల్లి పట్టణంలోని తామరచెరువు సమీపంలో పునరావాస సౌకర్యం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణాలు చేసింది. ఇట్టి కొత్త కొమ్మేపల్లి గ్రామంలో ఇల్లు నిర్మాణాలు చేసి దాదాపు మూడేళ్లు దాటినప్పటికే ఇక్కడ నివసిస్తున్న ముస్లింలు, హిందువులు, క్రిస్టియన్లు, కు వారి వారి దేవాలయాలు లేక ఇబ్బందులు గురవుతున్నమని ఎన్నిసార్లు సింగరేణి అధికారులు దృష్టికి తీసుకెళ్లిన మంజూరు చేయటం లేదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే దంపతుల కృషి ఫలితంగా ఎట్ట కేలకు సింగరేణి పై మూడు కులాలకు చెందిన వారికి ప్రార్థన మందిరా లను మంజూరు చేసి దాదాపు రూ 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్త కొమ్మేపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు దంపతులు పై కులాలకు చెందిన వారికి ప్రార్థన మందిరా లకు భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో అన్ని కులమతాలను సమానంగా చూడటమే కాకుండా వారిని గౌరవించి నేడు చర్చి మసీదు , రామాలయం లాంటి దేవాలయాలకు నిధులు మంజూరు చేయటం జరిగిందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులమతాలను గౌరవించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ప్రతి రంజాన్ కి ముస్లింలను క్రిస్మస్ కు క్రిస్టియన్లను గౌరవించి వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ సివిల్ ఎస్సీ రవికుమార్ వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ డిసిసిబి డైరెక్టర్ చల్లగల్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు చల్లగల్ల నరసింహారావు కమల్ పాషా దొడ్డ శ్రీనివాసరావు తదితరులతో పాటు వివిధ కులమతాలకుచెందిన పెద్దలు హాజరైన వారిలో ఉన్నారు.

## బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సీతారాం టాకీస్ ఆవరణలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పట్టిన అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు, నాయకులు కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ మహిళలకు సంబంధించిన న్యాయం కల్పించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత..

టేకులపల్లి, ప్రభాతవార్త:

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని స్వాధీన పరచుకున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని స్వాధీన పరచుకున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టేకులపల్లి బోడు ఎక్స్ రోడ్డు అశోక్ లేలాండ్ ఆటో వాహనంలో 30 క్వింటాళ్ల పిడిఎఫ్ రైస్ తో వస్తున్న ఆపి తనిఖీ చేయగా పిడిఎఫ్ రైస్ ఉన్నట్టు గుర్తించి వారిని విచారించగా ఊరు రా తిరిగి పిడిఎఫ్ రైసును స్వాధీన పరుచుకొన్నాం అని వారు తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఇల్లందు సివిల్ సప్లై డిటీకి అప్పగించారు. అనంతరం ట్రాలీ డ్రైవర్ లచ్చిరాం, టేకులపల్లికి చెందిన రేషన్ కొనుగోలు దారి బి.లాలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

## కందుకూరు దేవస్థానం చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వేంసూర్,మార్చి 8, ప్రభాతవార్త:

వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో శనివారం రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఒగ్గు సత్యనారాయణ రెడ్డి( భారతీయుడు)మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.